# రిపోర్టర్లు కావలెను

పత్రిక ప్రారంభించిన అతి స్వల్ప కాలంలోనే అత్యధిక మంది పాఠకుల మన్ననలు పొందుతూ ముందుకు దూసుకెళ్తున్న క్విక్ టుడే దినపత్రికలో పనిచేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుంచి రిపోర్టర్లు కావలెను



అనుభవం ఉన్నవారికి మాత్రమే ప్రాధాన్యం

EDITOR:
G.BUCHI REDDY
8125972476



quicktodaynews.com RNI NO : TELTEL/2023/86487

# క్విక్ టుడే

QUICK TODAY తెలుగు దినపత్రిక






క్విక్ టుడే దినపత్రికలో ప్రకటనల కోసం సంప్రదించండి..
8125972476



| మల్కాజిగిరి | సంపుటి : 3 | సంచిక : 198 | ఆదివారం | 19-04- 2026 | వెల: 3 రూ./- | పేజీలు : 8 |
|---|---|---|---|---|---|---|
| MALKAJGIRI | Volume: 3 | Issue: 198 | Sunday | 19-04- 2026 | Price: ₹3/- | Pages: 8 |




## మళ్లీ హర్మూజ్ మూసివేత

నౌకా దిగ్బంధనం ప్రకటించిన ట్రంప్

పశ్చిమాసియాలో మళ్లీ ఉద్రిక్తతలు

రెండు వాణిజ్య నౌకలపై ఇరాన్ సైన్యం కాల్పులు

అందులో భారత జెండా ఉన్న ట్యాంకర్ ఒకటిగా గుర్తింపు 2



## ఉద్యోగులు, పెన్షనర్లకు 2శాతం డీఏ పెంపు

కేంద్ర ప్రభుత్వం శుభవార్త

13వేల కోట్లతో సావరిన్ మారిటైమ్ ఫండ్ ఏర్పాటు

కేంద్ర కేబినెట్ భేటీలో కీలక నిర్ణయాలు 2

# మహిళల కలలు ధ్వంసం

## మహిళా బిల్లు అడ్డుకోవడం భ్రూణహత్యే



నారీశక్తి ఎదకుండా అడ్డుకున్న విపక్షాలు

కాంగ్రెస్, ఎస్పీ, తృణమూల్, డీఎంకేలదే ఈ బాధ్యత

ఆ పార్టీలు ఓడించింది బిల్లును కాదు.. మహిళా శక్తిని

కుటుంబ పార్టీలతో మహిళలకు న్యాయం జరగదు

అన్ని రాష్ట్రాలకు సమన్యాయం జరిగేలా సవరణ బిల్లు తెచ్చాం

రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందని కాంగ్రెస్ దుష్ప్రచారం

ఈ పాపం ఆ పార్టీలను వదిలి పెట్టదు... మహిళా శక్తి చూస్తూ ఊరుకోదు

జాతిని ఉద్దేశించి చేసిన ప్రసంగంలో మోదీ ఘాటు విమర్శలు

**న్యూఢిల్లీ, ఏప్రిల్18:**
భారత నారీశక్తి ఎదగకుండా కాంగ్రెస్ తదితర విపక్షాలు అడ్డుకున్నాయని ప్రధాని మోదీ ఆక్షేపించారు. భారత మహిళల కలలను ధ్వంసం చేశారని విమర్శించారు. 131వ రాజ్యాంగ సవరణ బిల్లు లోక్‌సభలో వీగిపోయిన నేపథ్యంలో.. దేశ ప్రజలను ఉద్దేశించి శనివారం మోదీ ప్రసంగించారు. ఈ సందర్భంగా ప్రధాని దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పారు. ఈ బిల్లును ఆమోదింపచేయకపోవడం తనకు బాధ కలిగించిందన్నారు. ఇది ముమ్మాటికీ భ్రూణ హత్యేనని అన్నారు. దేశ హితమే తమకు అత్యంత ముఖ్యమని, కొందరికి మాత్రం దేశం కంటే రాజకీయాలే ముఖ్యమని విమర్శించారు. దేశ హితం కోసం, నారీ శక్తి హితం కోసం బిల్లు తెచ్చామన్న ఆయన.. మహిళా శక్తిని ఈ దేశం ఇంకా చూడాల్సి ఉందన్నారు. స్వార్థ రాజకీయాల కోసం నారీ శక్తిని అడ్డుకున్నారని అన్నారు. మహిళా

మిగతా 2లో



## దక్షిణాదిని దెబ్బతీసే కుట్రను అడ్డుకున్నాం

మహిళా బిల్లు ముసుగులో డీలిమిటేషన్ చట్టం

మహిళా బిల్లు వీగిపోవడంతో పక్షాలపై అసత్య ప్రచారం

చిత్తశుద్ధి ఉంటే కేవలం మహిళా బిల్లు తేవాలి

అందుకు ఇండియా కూటమి బేషరతుగా మద్దతు ఇస్తుంది

బీజేపీతో జతకట్టిన పార్టీలకు ఎదురుదెబ్బలు తప్పవు

తెలుగు దేశం పార్టీకి కూడా ఆ ప్రమాదం ఉంది

మీడియా సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి

**న్యూఢిల్లీ, ఏప్రిల్18:**
మహిళా బిల్లు పేరుతో డీలిమిటేషన్ బిల్లు తీసుకువచ్చారని కేంద్ర ప్రభుత్వంపై తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి విమర్శలు గుప్పించారు. మహిళా బిల్లు వీగిపోవడంతో ప్రతిపక్షాలపై అసత్య ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. దిల్లీలో ఆయన విOడియాతో మాట్లాడారు. మహిళల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ చాలా చేసిందని పేర్కొన్నారు. మహిళా బిల్లు

మిగతా 2లో

## మహిళా బిల్లును అడ్డుకోవడం చరిత్రాత్మక తప్పిదం

సమాధానం చెప్పకోలేని స్థితిలో విపక్షాలు

కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి విమర్శలు 3



బిల్లు వీగిపోవడం

## ఆనందం

దేశాన్ని విభజించే కుట్రలను ఆపారు

వారందరికీ ఎన్నో కృతజ్ఞతలు



**చెన్నై, ఏప్రిల్18:**
లోక్‌సభలో శుక్రవారం రాజ్యాంగ 131 సవరణ బిల్లు 2026 వీగిపోయింది. దీంతో నల్లచట్టమైన డీలిమిటేషన్‌ని కేంద్రం ఉపసంహరించుకుంది. డీలిమిటషన్ అనే నల్లచట్టానికి వ్యతిరేకంగా ప్రతిపక్షాలు చేసిన

మిగతా 2లో



మహిళా బిల్లు వెనుక

## డీలిమిటేషన్ కుట్ర

డీలిమిటేషన్‌తో తమిళనాడు ప్రాధాన్యం తగ్గింపు

అందుకే రాజ్యాంగ సవరణ బిల్లును అడ్డుకున్నాం

తమిళనాడు ఎన్నికల ప్రచారంలో రాహుల్

**చెన్నై, ఏప్రిల్18 (క్విక్ టుడే న్యూస్):**
మహిళా రిజర్వేషన్ సవరణ బిల్లు పార్లమెంటులో వీగిపోవడంపై కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ స్పందించారు. మహిళా రిజర్వేషన్ల వెనుక నియోజకవర్గాల పునర్విభజన దాగి ఉందని, రిజర్వేషన్ల పేరుతో పునర్విభజన బిల్లును ఆమోదించుకోవాలని కేంద్రం చూసిందని అన్నారు. ఈ డీలిమిటేషన్ బిల్లుతో తమిళనాడుకు ప్రాతినిధ్యం తగ్గిపోతుందని చెప్పారు. అందుకే దానిని అడ్డుకున్నామని అన్నారు. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా తిరువళ్లూరు జిల్లా పొన్నేరిలో జరిగిన ర్యాలీలో రాహుల్ శనివారంనాడు పాల్గొన్నారు. తమిళ భాష, సంస్కృతిని

మిగతా 2లో



తెలుగు రాష్ట్రాల నేతలకు కేంద్రమంత్రి

## అల్పాహార విందు

హాజరైన సీఎం రేవంత్ సహా పలువురు నేతలు

**న్యూఢిల్లీ, ఏప్రిల్18:**
తెలుగు రాష్టాల నేతలకు ఆంధ్ర నుంచి కేంద్రమంత్రిగా ఉన్న భూపతిరాజు శ్రీనివాస వర్మ ఆతిథ్యం ఇచ్చారు. శనివారం ఉదయం తెలుగు రాష్టాల నేతలకు కేంద్ర మంత్రి అల్పాహార విందు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ అల్పాహార విందులో ఎటువంటి రాజకీయ కోణం లేదని స్పష్టం చేశారు. డిసెంబర్ 9 నాటికి హైదరాబాద్ క్లీన్ అండ్ గ్రీన్‌గా ఉండాలని ఈవీ బస్సులు ఇవ్వాలని రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారని తెలిపారు. ఎలక్ట్రిక్ బస్సుల కేటాయింపులు చేశామని.. త్వరలో అందజేస్తామని చెప్పారు. మహిళా రిజర్వేషన్ 2029 నుంచి అమలు చేసేందుకు ఒక ప్రయత్నం

మిగతా 2లో

## తెలంగాణ ఆత్మగౌరవం దెబ్బతీసిన తేజస్వీసూర్య

పెదవి విప్పని తెలంగాణ బీజేపీ, కాంగ్రెస్ ఎంపీలు

ఈ వ్యవహారాన్ని ఇంతటితో వదిలే ప్రసక్తి లేదు

రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమే అన్న హరీష్ రావు

రాజకీయ పునరేకీకరణ ప్రారంభమయ్యిందన్న కేటీఆర్

జగిత్యాలలో కేసీఆర్ సభ ఏర్పాట్లు పరిశీలన 4



## 20న రెండో విడుత రైతుభరోసా

కాటారాం సభలో విడుదల చేయనున్న రేవంత్



**హైదరాబాద్, ఏప్రిల్18:**
తెలంగాణ రైతులకు ప్రభుత్వం శుభవార్త తెలిపింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న 'రైతు భరోసా'పథకం రెండో విడత నిధుల విడుదలకు ముహూర్తం ఖరారైంది. ఈ నిర్ణయంతో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న లక్షలాది మంది రైతులకు పెట్టుబడి సాయం అందనుంది. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు సంక్షేమమే ధ్యేయంగా కీలక నిర్ణయం తీసుకున్నారు. వానాకాలం సాగుకు అన్నదాతలు సిద్ధమవుతున్నారు. ఈ క్రమంలో రైతు భరోసా నిధులు విడుదల చేయాలని సీఎం నిర్ణయించారు. భూపాలపల్లి

మిగతా 2లో



పులి బయటకు వస్తే

## సంగతి చెబుతాం

ఎన్ని మేకలను మింగిందో బయపెడుతాం

ఎన్ని ఆవులను తిన్నదో చెబుతాం

కేసీఆర్ జగిత్యాల సభపై పీసీసీ చీఫ్ సెటైర్లు 3

## పుష్కరాలకు ముందే పోలవరం పూర్తి చేస్తాం



మూడుసార్లు గోదావరి పుష్కరాలు నిర్వహించే అదృష్టం

రాజధాని అమరావతి రైతుల త్యాగం మరువలేనిది

మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో చంద్రబాబు 3

తరువాయి పేజీ..



## తెలుగు రాష్ట్రాల నేతలకు కేంద్రమంత్రి
# అల్పాహార విందు

చేశామని.. కానీ విపక్షాలు వ్యతిరేకించాయన్నారు. 2029 నుంచే మహిళా రిజర్వేషన్ అమలు కావాలని ఆశిద్దామని కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ వెల్లడించారు. అల్పాహార విందుకు కేంద్ర మంత్రులు రామ్మోహన్ నాయుడు, కుమారస్వామి, పెమ్మసాని చంద్రశేఖర్, టీడీపీ ఎంపీలు, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, తెలంగాణ బీజేపీ ఎంపీ లక్ష్మణ్ హాజరయ్యారు. ఏపీ మంత్రి పయ్యావుల కేశవ్, ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు కూడా ఈ విందులో పాల్గొన్నారు.

## బిల్లు వీగిపోవడం
# ఆనందం

పోరాటం పార్లమెంటులో విజయం సాధించిందని తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ అన్నారు. దానిని ఓడించినందుకు ఇండియా బ్లాక్ ఎంపీలకు, మహిళలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ మేరకు ఆయన శనివారం సామాజిక మాధ్యమం ఎక్స్‌లో వీడియో పోస్టు చేశారు. నేను ఆనందంతో, నూతన శక్తితో మీ ముందు నిలబడ్డాను. డీలిమిటేషన్ అనే నల్లచట్టానికి వ్యతిరేకంగా మన పోరాటం విజయవంతమైంది. ఈ ప్రమాదాన్ని ఏడాది క్రితమే ఊహించి, ఈ విజయాన్ని సాధించడానికి అవసరమైన పనులన్నీ అప్పుడే మొదలుపెట్టాము. మొదట ముఖ్యమంత్రులు, ప్రతిపక్ష నాయకుల సమన్వయ సమావేశంతో మొదలుపెట్టి, మొన్న మేము నల్లజెండా ఎగురవేసి నల్లచట్టం ప్రతిని దహనం చేశాము. అప్పుడు నేను దహనం చేసిన ప్రతిల మంటను వ్యాపించ నివ్వండి అని నేను అన్నాను. అదే నిన్న పార్లమెంటులో కూడా మంటలు చెలరేగాయి' అని స్టాలిన్ వీడియోలో అన్నారు. హిళా రిజర్వేషన్ల నెపంతో మోసపూరిత ప్రయత్నాన్ని ప్రతిఘటించిన తమిళనాడు ప్రజలకు, ముఖ్యంగా మహిళలను ఆయన ప్రశంసించారు. అలాగే శుక్రవారం పార్లమెంటులో 50,60 వ దశకాల నాటి పాత డిఎంకెని చూడడం అంటే ఏమిటని అడుగున్న కొంతమంది అపరిపక్వ వ్యక్తులతో 'ఇదే డిఎంకె' చూడండి' అని నేను చెప్పాను. నిన్న మేమ దాన్ని బలంగా చూపించాం అని స్టాలిన్ వీడియో సందేశంలో అన్నారు. పార్లమెంటులో దీనిని ఓడించిన ప్రతి ఒక్కరికీ తాను కృతజ్ఞతలు తెలిపారు. ఇండియా బ్లాక్ పార్టీలతో సహా అన్ని ప్రతిపక్ష పార్టీల ఎంపీలు ఏకతాటిపై నిలబడటం వల్లే ఇది సాధ్యమైందని ఆయన అన్నారు. దేశాన్ని విభజించే ప్రయత్నాల కు ఇది భారీ దెబ్బ అని ఆయన పేర్కొన్నారు. ఈ పరిణామం ప్రతిపక్ష పార్టీల మధ్య పెరుగుతున్న ఐక్యతను ప్రదర్శిస్తోందని ఆయన తెలిపారు. ఇది మోడీ ప్రభుత్వానికి ఆరంభం మాత్రమే. మోడీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజ్యాంగ సవరణ బిల్లు 12 ఏళ్లలో తొలిసారిగా వీగిపోయిందని ఆయన ఎత్తిచూపారు.

## 20న రెండో విడుత
# రైతుభరోసా

జిల్లా కాటారంలో ఈనెల 20వ తేదీన నిర్వహించనున్న భారీ బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా ఈ నిధులను విడుదల చేయనున్నారు. బటన్ నొక్కి నేరుగా రైతుల బ్యాంక్ ఖాతాల్లోకి నగదును జమ చేయనున్నారు. రెండో విడత నిధుల విడుదల ద్వారా రాష్ట్రంలోని మెజారిటీ రైతులకు లబ్ధి చేకూరనుంది. ప్రతి ఎకరానికి రూ. 6,000 చొప్పున పెట్టుబడి సాయం అందనుంది. ఈ విడతలో 45,11,947 మంది రైతులకు ప్రయోజనం చేకూరనుంది. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 1.50 కోట్ల ఎకరాలకు ఈ సాయం వర్తించనుంది. ప్రభుత్వం రైతు భరోసా కోసం భారీగా నిధులను వెచ్చిస్తోంది. దీనికి సంబంధించిన గణాంకాలు కింది విధంగా ఉన్నాయి. ఇప్పటికే ప్రభుత్వం రూ. 3,590 కోట్లను రైతుల ఖాతాల్లో సక్సెస్‌ఫుల్‌గా జమ చేసింది. 20వ తేదీన రూ. 5,653 కోట్లు జమ కానున్నాయి. మొత్తం 73 లక్షల మంది రైతులకు ఈ పథకం ద్వారా ప్రయోజనం చేకూరనుంది. మిగిలిన రైతుల కోసం మూడో విడత నిధులను విడుదల చేయడానికి కూడా ప్రభుత్వం సిద్ధంగా ఉందని ప్రకటించింది. విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేసే సమయంలో ఈ నగదు అందడం వల్ల రైతన్నలకు వడ్డీ వ్యాపారుల భారం తప్పుతుంది. నిధులు సకాలంలో అందడం వల్ల అన్నదాతలు సాగు పనులను వేగవంతం చేసే అవకాశం ఉంటుంది. తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల హామీలను నెరవేర్చే క్రమంలో రైతు భరోసా నిధుల విడుదలకు ప్రాధాన్యం ఇస్తోంది. కాటారం సభ వేదికగా జరగనున్న ఈ కార్యక్రమం రాష్ట్ర వ్యవసాయ రంగంలో కొత్త ఉత్సాహాన్ని నింపనుంది.

## మహిళా బిల్లు వెనుక
# డీలిమిటేషన్ కుట్ర

దెబ్బతీసేందుకు ఆరఎసఎస్, బీజేపీ గత కొన్నేళ్లుగా ప్రయత్నిస్తున్నాయని రాహుల్ విమర్శించారు. తమిళనాడుతో తనకున్న అనుబంధాన్ని వివరిస్తూ 'చాలా ఏళ్లుగా తమిళనాడు ప్రజలతో నాకు అనుబంధం ఉంది. నేను తమిళనాడులో పుట్టలేదు. నా కుటుంబం కూడా తమిళనాడు నుంచి వచ్చినది కాదు. అయినప్పటికీ ఇది నా సొంతిల్లులా అనిపిస్తుంది. తమిళ భాష, సంస్కృతిపై ఆరఎసఎస్, బీజేపీ దాడికి ప్రయత్నిస్తున్నాయి. వీళ్లకెంత ధైర్యం అని నాకు అపిస్తుంటుంది' అని రాహుల్ అన్నారు. పార్లమెంటులో పరిణామాలపై మాట్లాడుతూ, కొత్త బిల్లు పేరుతో వాళ్లు పార్లమెంటు ముందుకు వచ్చారని, దానిని మహిళా బిల్లు అని చెబుతున్నారని, అయితే మహిళా బిల్లును 2023లోనే ఆమోదించడం జరిగిందని తెలిపారు. బిల్లు వెనుక అసలు ఉద్దేశం నియోజకవర్గాల పునర్విభజనేనని అన్నారు. పార్లమెంటులో తమిళనాడుకు ప్రాతినిధ్యం తగ్గించడం, దక్షిణాది, ఈశాన్య రాష్ట్రాలను బలహీనపరచడం బిల్లు ఉద్దేశమని, అందువల్లే ఆ బిల్లును తాము ఓడించామని చెప్పారు. భారతదేశం రాష్ట్రాల యూనియన్ అనీ, అన్ని రాష్ట్రాల ను సమానంగా చూడాలని, కేంద్రంలో ప్రతి రాష్ట్రానికి మాట్లాడే అవకాశం, భాష, సంప్రదాయాలను స్వేచ్ఛగా ప్రకటించుకునే వీలుండాలని అన్నారు. బీజేపీ పాలనా విధానం ఇందుకు భిన్నంగా ఉందని, ప్రధానమంత్రి ఒకే దేశం, ఒకే నేత, ఒకే భాష, ఒకే ప్రజ అంటూ రాజ్యాంగంపై దాడి చేస్తున్నారని విమర్శించారు. కేంద్రం గుత్తాధిపత్యాన్ని తమ కూటమి అడ్డుకుంటుందని చెప్పారు. ఢిల్లీ నుంచి తమిళనాడును శాసించాలని బీజేపీ, ఆరఎసఎస్ అనుకుంటు న్నాయని రాహుల్ విమర్శించారు. అయితే ఇందుకు తాము ఎంతమాత్రం అనుమతించేది లేదన్నారు. తమిళనాడు తన భవిష్యత్తును తానే నిర్దేశించుకుంటుందని, తమిళ సంస్కృతి, హక్కులు, భాషా పరిరక్షణలో తాము ప్రజలకు బాసటగా ఉంటామని చెప్పారు. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ఏప్రిల్ 23న జరుగనుండగా, మే 4న

# మహిళల కలలు ధ్వంసం

బిల్లును కాంగ్రెస్, డీఎంకే, టీఎంసీ అడ్డుకున్నాయని, అలాంటి కుటుంబ పార్టీలు మహిళలను ఎదగనీయవన్నారు. ఆ పార్టీలు ఓడించింది బిల్లును కాదు.. మహిళా శక్తిని. తమకు జరిగిన అన్యాయాన్ని మహిళలు ఎప్పటికీ మర్చిపోరు. కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు కలిసి మహిళల ఆత్మగౌరవాన్ని దెబ్బతీశాయని అన్నారు. మహిళా బిల్లును అడ్డుకున్న పార్టీలకు తప్పకుండా శిక్ష పడుతుంది. మహిళా రిజర్వేషన్ బిల్లును అడ్డుకున్న పాపం వారిని వదిలిపెట్టదన్నారు. అన్ని విషయాలను మహిళలు గమనిస్తూనే ఉన్నారు. మహిళలు తమ హక్కు కోసం 40 ఏళ్లుగా పోరాడుతున్నారు. రిజర్వేషన్ల కోసం ఎందరో మహిళలు పోరాటం చేశారు. ఎంతో నిజాయతీతో తెచ్చిన బిల్లును ప్రతిపక్ష నేతలు అడ్డుకున్నారు. మహిళా బిల్లు క్రెడిట్ తీసుకోవాలని విపక్ష నేతలకు విజ్ఞప్తి చేశాం. అన్ని రాష్ట్రాలకు సమాన బలం దక్కేలా బిల్లు తీసుకొచ్చాం. మహిళా బిల్లును అడ్డుకొని విపక్షాలు భ్రూణహత్యకు పాల్పడ్డాయి. ఈ భ్రూణహత్యలో ప్రధాన పాపం కాంగ్రెస్, టీఎంసీ, డీఎంకే, ఎస్పీ పార్టీలదే. మహిళలకు రిజర్వేషన్ ఇవ్వడం విపక్షాలకు ఇష్టం లేదు.



కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు ప్రాయశ్చిత్తం చేసుకోవాలి. కాంగ్రెస్ పార్టీ.. మహిళా రిజర్వేషన్ బిల్లును గతంలో చాలాసార్లు అడ్డుకుంది. మహిళా బిల్లును అడ్డుకొని విపక్ష పార్టీలు నిజస్వరూపం చూపించాయి. కాంగ్రెస్ పార్టీ పరాన్న జీవిలా బతికేస్తోంది. స్థానిక పార్టీలపై ఆధారపడి ఆ పార్టీ జీవిస్తోంది. మహిళా బిల్లుపై అవే కుట్రలు, కుతంత్రాలు చేశారు. కాంగ్రెస్, తృణమూల్, సమాజ్‌వాదీ, డీఎంకేకు ప్రజలు బుద్ధి చెబుతారు. నారీశక్తి వందన్ అధినియం బిల్లు వ్యతిరేకులు తగిన మూల్యం చెల్లించుకుంటారు.డీలిమిటేషన్‌పై కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు అసత్యాలు ప్రచారం చేశాయి. స్వార్థ రాజకీయాలతో ఆయా రాష్ట్రాల ప్రజలనూ మోసం చేస్తున్నాయి. డీలిమిటేషన్ వల్ల ఏ రాష్ట్రానికీ నష్టం జరగదని స్పష్టంగా చెప్పాను. అన్ని రాష్ట్రాలకు లోక్‌సభలో ప్రాతినిధ్యం పెరుగుతుందని హామీ ఇచ్చాను. బిల్లు ఆమోదం పొందితే అన్ని రాష్ట్రాల్లో సీట్లు పెరిగేవి. సీట్లు పెరిగితే కాంగ్రెస్, టీఎంసీ, ఎస్పీ వంటి అన్ని పార్టీలకు ప్రయోజనమే. రామ్ మనోహర్ లోహియా స్వప్నాలను సమాజ్‌వాదీ పార్టీ తుంగలో తొక్కింది. కాంగ్రెస్ పార్టీ సంస్కరణలకు ఎప్పుడూ వ్యతిరేకమే. జన్‌ధన్, డిజిటల్ పేమెంట్స్, జీఎస్టీని, ఆర్టికల్ 370 రద్దు, ట్రిపుల్ తలాక్ రద్దును కూడా కాంగ్రెస్ వ్యతిరేకించిందని ఈ సందర్భంగా మోడీ ప్రస్తావించారు. ఉగ్రవాదం, నక్సలిజం విషయాల్లోనూ కాంగ్రెస్ వైఖరి మర్చిపోలేం. సంస్కరణ పేరు వింటే చాలు.. కాంగ్రెస్ వెంటనే వ్యతిరేకిస్తుందని మండిపడ్డారు. ఆ పార్టీవన్నీ నెగటివ్ రాజకీయాలు. ఏ సంస్కరణ వచ్చినా కాంగ్రెస్ అడ్డుకుంటుంది.. దుష్ప్రచారం చేస్తుంది. ప్రజలను తప్పుదోవ పట్టించడం కాంగ్రెస్‌కు వెన్నతో పెట్టిన విద్య అని అన్నారు. దేశానికి మేలు చేసే ప్రతి నిర్ణయాన్నీ అడ్డుకోవడం కాంగ్రెస్ నైజం. సైనికుల వన్ ర్యాంక్, వన్ పెన్షన్‌ను 40 ఏళ్లపాటు కాంగ్రెస్ అడ్డుకుంది. దేశంలోని మహిళలు, యువతులు కలిసి కాంగ్రెస్‌కు గట్టిగా జవాబిస్తారని మోదీ అన్నారు.

## మళ్లీ హర్మూజ్
# మూసివేత
### నౌకా దిగ్బంధనం ప్రకటించిన ట్రంప్
### పశ్చిమాసియాలో మళ్లీ ఉద్రిక్తతలు
### రెండు వాణిజ్య నౌకలపై ఇరాన్ సైన్యం కాల్పులు
### అందులో భారత జెండా ఉన్న ట్యాంకర్ ఒకటిగా గుర్తింపు



**టెహ్రాన్, ఏప్రిల్18:**
పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు మరింత పెరిగాయి. నౌకా దిగ్బంధనం కొనసాగుతుందని ట్రంప్ ప్రకటించిన నేపథ్యంలో ఇరాన్ మళ్లీ హోర్ముజ్ జలసంధిని మూసేసింది. తాజాగా హోర్ముజ్‌లో ప్రయాణిస్తున్న వాణిజ్య నౌకలపై కాల్పులు జరిగినట్లు వార్తలు వస్తున్నాయి. రెండు వాణిజ్య నౌకలపై ఇరాన్ సైన్యం కాల్పులకు పాల్పడినట్టు అంతర్జాతీయ మీడియా పేర్కొంది. వాటిల్లో భారత జెండా ఉన్న ట్యాంకర్ ఒకటి ఉన్నట్టు సమాచారం. హోర్ముజ్ జలసంధి గుండా వెళ్తున్న రెండు వాణిజ్య నౌకలపై ఐఆర్‌జీసీకి చెందిన ఇరాన్ గన్‌బోట్లు కాల్పులు జరిపాయి. అయితే ఈ దాడిలో ట్యాంకర్లు, వాటిల్లోని సిబ్బంది సురక్షితంగానే ఉన్నారని సమాచారం. ఈ నేపథ్యంలో భారత్‌కు చెందిన మరో రెండు నౌకలను దారి మళ్లించినట్టు 'ట్యాంకర్ ట్రాకర్స్' తెలిపింది. ఇరాక్ నుంచి రెండు మిలియన్ బ్యారెళ్ల ముడి చమురును భారత్‌కు తీసుకొస్తున్న ట్యాంకర్లు హోర్ముజ్ జలసంధి నుంచి వెనక్కి మళ్లినట్టు సమాచారం. కాగా, అమెరికాతో చర్చల సందర్భంగా హోర్ముజ్ జలసంధిని పూర్తిగా తెరుస్తున్నట్టు శుక్రవారం ఇరాన్ ప్రకటించింది. అయితే ఇరాన్ ఓడ రేవుల చుట్టు అమెరికా దిగ్బంధనాన్ని కొనసాగిస్తున్నట్టు ట్రంప్ ప్రకటించారు. దీంతో ఇరాన్ తిరిగి హోర్ముజ్ జలసంధిని మూసేసింది. హోర్ముజ్ జలసంధిని మూసేసినట్టు ఇరాన్ ప్రకటించిన కొద్ది గంటల్లోనే ఈ కాల్పులు జరిగాయి.

## ఉద్యోగులు, పెన్షనర్లకు
## 2శాతం డీఏ పెంపు

**న్యూఢిల్లీ, ఏప్రిల్18:**
కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు, పెన్షనర్లకు ప్రభుత్వం శుభవార్త చెప్పింది. కరవు భత్యం (డీఏ) 2 శాతం పెంచడానికి నిర్ణయం తీసుకుంది. దీనికి కేంద్ర క్యాబినెట్ ఆమోద ముద్ర వేసింది. ఏటా రెండుసార్లు కేంద్ర ప్రభుత్వం డీఏను సవరిస్తుంది. పెరుగుతున్న నిత్యావసర ధరలకు అనుగుణంగా ఉద్యోగులు, పెన్షనర్లకు ఈ భత్యాన్ని అందజేస్తారు. ఏటా జనవరి, జులైలో ఈ సవరింపు ఉంటుంది. అయితే ఈసారి డీఏ పెంపు ప్రకటన ఆలస్యమైంది. దాంతో ఉద్యోగుల నుంచి ఆందోళన వ్యక్తమైంది. అలాగే ఈ క్యాబినెట్ సమావేశంలో సావరిన్ మారిటైమ్ ఫండ్ ఏర్పాటుకు కూడా ఆమోదం లభించింది. దీనికోసం రూ.13వేల కోట్లు కేటాయించనున్నారు. దీనికింద భారత జెండా నౌకలు, భారత్ నుంచి రాకపోకలు సాగించే నౌకలకు బీమా కవరేజీ అందించడమే లక్ష్యం. పశ్చిమాసియా ఉద్రిక్తతలతో హర్మూజ్ జలసంధిలో రవాణా నౌకలపై దాడులు జరిగిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఈ నిధిని ఏర్పాటుచేయడం గమనార్హం.

## దక్షిణాదిని దెబ్బతీసే
# కుట్రను అడ్డుకున్నాం

వీగిపోవడం.. భాజపా విధానాల ఓటమిగా భావించాలి. ఈ బిల్లుపై ప్రధాని మోదీకి నిజాయతీ లేదు. నిజాయతీగా మహిళా రిజర్వేషన్ బిల్లు తీసుకువస్తే.. పార్లమెంట్‌లో అందరూ మద్దతు తెలిపేవారని అన్నారు. అయితే మహిళా బిల్లు పేరుతో డీలిమిటేషన్ బిల్లు తీసుకువచ్చి దక్షిణాదికి అన్యాయం చేయాలని చూశారు. ప్రధాని మోదీ.. ఉత్తర, దక్షిణ భారత్ మధ్య అంతరాలు సృష్టించే విధానాన్ని విరమించుకోవాలన్నారు. మహిళా రిజర్వేషన్ల బిల్లుపై మాకు చిత్తశుద్ధి ఉంది. 2023 నాటి మహిళా బిల్లును పార్లమెంట్‌లో పెట్టాలి. ఆ బిల్లు పెడితే మద్దతు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నాం. ఇందులోనూ ఎస్సీ, ఎస్టీ ఓబీసీ రిజర్వేషన్లు అమలు చేయాలి. మహిళా రిజర్వేషన్ల బిల్లు విషయంలో రాజకీయం చేయాల్సిన అవసరం లేదని సీఎం రేవంత్ అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రధాని నరేంద్ర మోదీ సర్కార్ నిజాయితీగా తీసుకురాలేదని రేవంత్ రెడ్డి అన్నారు. మూడు బిల్లుల పేరుతో డీలిమిటేషన్ అమలుకు కుట్ర చేశారని ఆరోపించారు. రాజ్యాంగాన్ని మార్చేందుకు బీజేపీ కుట్ర చేసిందని.. దక్షిణాదికి జరిగే అన్యాయాన్ని లోక్ సభ సాక్షిగా అడ్డుకున్నామని పేర్కొన్నారు. విపక్షాల ఐక్యతతో మోదీ సర్కార్ ఓడిపోయిందన్నారు. ఇది రాజకీయ ఓటమి కాదని, బీజేపీ విధానాల ఓటమి అంటూ వ్యాఖ్యానించారు. మహిళా రిజర్వేషన్ల బిల్లు ఇప్పటికే పాసైందని.. చిన్న సవరణలతో రిజర్వేషన్లు అమలు చేయవచ్చని రేవంత్ అన్నారు. రిజర్వేషన్లు తొలగించేందుకే బీజేపీ కుట్ర చేసిందని.. బీజేపీకి 400 సీట్లు వచ్చి ఉంటే రాజ్యాంగాన్ని మార్చేవారని తీవ్రంగా మండిపడ్డారు. విపక్షాలపై బురద జల్లేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందని విమర్శించారు. 2023 మహిళా బిల్లును యథాతథంగా అమలు చేయాలని బీజేపీకి సూచించారు. అలా చేస్తే ఇండి కూటమి ఏకగ్రీవంగా మద్దతు ఇచ్చేందుకు సిద్ధమని ఆయన పేర్కొన్నారు. దక్షిణాది రాష్ట్రాలను ఒప్పించి తీసుకువచ్చే బాధ్యత తనదని ఈ సందర్భంగా రేవంత్ హామీ ఇచ్చారు. మహిళా రిజర్వేషన్లపై తమకు చిత్తశుద్ధి ఉందని, యూపీ ఎన్నికల్లోపు వాటిని అమలు చేయాలని ముఖ్యమంత్రి డిమాండ్ చేశారు. దీంతో ప్రజల్లో ఎవరికి మద్దతు ఉందో ప్రజాక్షేత్రంలోనే తేలుతుందని రేవంత్ రెడ్డి సవాల్ చేశారు. బిల్లును అడ్డుకోకుంటే డీలిమిటేషన్ పేరుతో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేసేవారని ధ్వజమెత్తారు. నార్త్, సౌత్ మధ్య అంతరాలు పెట్టే విధానం ఇకనైనా మార్చుకో వాలని బీజేపీకి సీఎం రేవంత్ రెడ్డి హితవుపలికారు. ఇకపోతే బీజేపీతో పొత్తు పెట్టుకున్న పార్టీల మనగడ భవిష్యత్తులో కష్టంగా ఉంటుందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హెచ్చరించారు. తెలుగుదేశం, చంద్రబాబు నాయుడు పరిస్థితి కూడా అలాగే అవుతుందని పేర్కొన్నారు. నితీశ్ కుమార్, ఏక్ నాథ్ షిండేలా పరిస్థితి మనం ఇప్పుడు చూస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం బీజేపీకి కేంద్రంలో సీట్లు తక్కువగా ఉన్నాయి కాబట్టి టీడీపీకి ఇంపార్టెన్స్ ఇస్తోందని పేర్కొన్నారు. లోక్‌సభ, రాజ్యసభ ఉన్నది చట్టాలు చేయడానికి మాత్రమేనని చెప్పుకొచ్చారు. వాటిని ఇంప్లిమెంట్ చేసేది స్థానికంగా ఉండే రాష్ట్ర ప్రభుత్వాలు అధికార యంత్రాంగమని తెలిపారు. 2/3 మెజార్టీ వచ్చినంత మాత్రాన అన్నింటిని చట్టాలు చేయలేమని పేర్కొన్నారు. కేంద్రంలో మెజార్టీ ఉందని ప్రధానిగా ఉన్న ఎవరైనా తనకు తనకు రాజుగా 2/ 3 మెజార్టీతో చట్టం చేసుకుంటే ఒప్పుకోరు కదా అని ప్రశ్నించారు.





# పూజ చేస్తుండగా విషాదం

**చీరకు నిప్పంటుకుని రిటైర్డ్ ప్రిన్సిపల్ విజయలక్ష్మి మృతి**

**హైదరాబాద్, ఏప్రిల్18 (క్విక్ టుడే న్యూస్):**

హైదరాబాద్ బేగంపేటలో విషాదం చోటుచేసుకుంది. తెల్లవారుజామున పూజ చేస్తూ దీపం వెలిగిస్తుండగా చీరకు నిప్పంటుకుని రిటైర్డ్ ప్రిన్సిపల్ విజయలక్ష్మీ (62) మరణించారు. వివరాల్లోకి వెళ్తే.. బేగంపేటలోని శ్యామ్‌లాల్ ప్రాంతానికి చెందిన విజయలక్ష్మీ ప్రభుత్వ స్కూల్ ప్రిన్సిపాల్‌గా రిటైర్ అయ్యారు. ప్రస్తుతం ఇంట్లో ఒంటరిగానే ఉంటుంది. రోజువారీ పూజల్లో భాగంగా తెల్లవారుజామున దీపం వెలిగిస్తుండగా ప్రమాదవశాత్తూ చీరకు నిప్పంటుకుంది. దీంతో ఆమె భయంతో ఇంట్లో అటు ఇటు పరిగెత్తగా మంటలు మరింత వ్యాపించాయి. సోఫా, కర్టెన్లు, ఇతర ఫర్నీచర్‌కు సైతం మంటలు అంటుకోవడంతో తీవ్రంగా గాయపడింది. అలాగే ఇంట్లో పొగ నిండి పోవడంతో ఊపిరాడక కుప్పకూలింది. ఇంట్లో నుంచి పొగలు రావడం గమనించి స్థానికులు వెంటనే పోలీసులు, ఫైర్ సిబ్బందికి సమాచారం అందించారు. హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను ఆర్పివేశారు. కాగా, వారు వచ్చేప్పటికే విజయలక్ష్మి మృతిచెందినట్లు తెలిసింది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తు?న్నారు.

# మహిళా బిల్లుపై నిరసనలకు పిలుపు

**బీజేపీ అధ్యక్షుడు రామచంద్రరావు గృహ నిర్బంధం**

**హైదరాబాద్, ఏప్రిల్18 (క్విక్ టుడే న్యూస్):**

తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రాంచందర్ రావును పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి ఇంటిని ముట్టడించేందుకు పిలుపునివ్వడంతో శనివారం ఉదయాన్నే రాంచందర్ రావు ఇంటికి వెళ్లిన పోలీసులు గృహ నిర్బంధం చేశారు. లోక్ సభలో శుక్రవారం మహిళా రిజర్వేషన్ బిల్లును కాంగ్రెస్ అడ్డుకుందంటూ రేవంత్ ఇంటి ముట్టడికి బీజేపీ సిద్ధమైంది. దీంతో పోలీసులు రంగంలోకి దిగారు. మరోవైపు పోలీసులు తనను నిర్బంధించడంపై ఆయన ఆగ్రహించారు. నారీ శక్తికి ద్రోహం చేసిన కాంగ్రెస్‌ను వదిలిపెట్టేది లేదని రాంచందర్ రావు హెచ్చరించారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు మాట్లాడారు. కాంగ్రెస్ వైఖరికి నిరసనగా ఈరోజు దేశ వ్యాప్త ఆందోళనకు పిలుపునిచ్చామన్నారు. పోలీసులు తనను హౌస్ అరెస్ట్ చేశారని, అయినా తమ పార్టీ శ్రేణులు, నాయకులు రేవంత్ రెడ్డి ఇంటిని ముట్టడిస్తారని హెచ్చరించారు. దేశంలో ఇంకా రాచరిక పాలన కావాలని కాంగ్రెస్ భావిస్తోందని మండిపడ్డారు. ఒక్క ముస్లిం సమాజానికి మేలు చేసేందుకు ఈ డ్రామా ఆడుతున్నారని ఆరోపించారు. దేశ ప్రజలు, తెలంగాణ సమాజం కాంగ్రెస్ పార్టీకి తగిన విధంగా బుద్ధి చెప్పాలని అన్నారు.

# పవన్ కల్యాణ్‌కు శస్త్రచికిత్స

**అమరావతి, ఏప్రిల18 (క్వక్ టుడే న్యూస్):**

ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు శస్త్రచికిత్స జరిగింది. పది రోజులు విశ్రాంతి తీసుకోవాలని వైద్యులు సూచించారు. శుక్రవారం ఉదయం పాలనా పరమైన అంశాలపై అధికారులతో చర్చిస్తున్న సమయంలో పవన్ తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. దీంతో వ్యక్తిగత వైద్యుల సలహాతో కార్యక్రమాలను రద్దు చేసుకున్న ఆయన ఆస్పత్రికి వెళ్లారు. పలు వైద్యపరీక్షలు నిర్వహించిన వైద్యులు.. శనివారం సాయంత్రం శస్త్రచికిత్స చేశారు. కనీసం 10 రోజుల పాటు పూర్తి విశ్రాంతి తీసుకోవాలని, దీర్ఘకాలం పాటు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచించారు. పూర్తి స్వస్థత చేకూరేందుకు కాస్త ఎక్కువ సమయం పడుతుందని తెలిపారు. ఈ మేరకు పార్టీ కార్యాలయం ఓ ప్రకటన విడుదల చేసింది. హైదరాబాద్ అపోలోలో ఆయన ముక్కుకు శస్త్రచికిత్స జరిగినట్లు తెలుస్తోంది.

# 20నుంచి 26 వరకు వెల్ఫేర్ వీక్

**కలెక్టర్లతో సీఎస్ వీడియో కాన్ఫరెన్స్**

**హైదరాబాద్, ఏప్రిల్18 (క్విక్ టుడే న్యూస్):**



99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ 20 నుండి ఏప్రిల్ 26 వరకు రాష్ట్రవ్యాప్తంగా 'వెల్ఫేర్ వీక' నిర్వహించనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణా రావు తెలిపారు. ఈ సందర్భంగా కార్యక్రమం అమలు తీరుపై ఆయన శనివారం సచివాలయం నుండి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ ఈసందర్భంగా స్పెషల్ చీఫ్ సెక్రెటరీ సబ్యసాచి ఘోష్ రోజువారీ షెడ్యూల్‌ను వివరించారు జిల్లా కలెక్టర్లు ప్రతి కార్యక్రమం అమలును క్షుణ్ణంగా పర్యవేక్షించి సమగ్ర నివేదికను ప్రభుత్వానికి అందించాలని ఘోష్ సూచించారు. ప్రజాప్రతినిధు లను అన్ని కార్యక్రమాల్లో చురుకుగా భాగస్వామ్యం చేయాలని, తద్వారా విస్తృత ప్రచారం, పారదర్శకత పెరుగుతుందని ప్రణాళిక కార్యదర్శి గౌరవ్ ఉప్పల్ తెలిపారు. ప్రభుత్వ ప్రధాన పథకాలు సంక్షేమ కార్యక్రమాలపై ప్రజల్లో అవగాహన పెంపొందించాలని అన్నారు. వ్యవసాయ కార్యదర్శి సురేంద్ర మోహన్, సిహెచ్. ప్రియాంక, ఇతర అధికారులు వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.

# నల్ల బ్యాడ్జీలతో ఐటీసీ కార్మికుల నిరసన

**భద్రాచలం, ఏప్రిల్18 (క్విక్ టుడే న్యూస్):**

కార్మిక సమస్యలు తక్షణం పరిష్కరించాలని కార్మిక జేఏసీ ఆధ్వర్యంలో శనివారం ఐటీసీ కర్మాగారం అడ్మిన్ బ్లాక్ వద్ద పెద్ద ఎత్తున కార్మికులు నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపారు. 13వ వేతన ఒప్పందంలో పెండింగ్ సమస్యలు పరిష్కరించడం లేదని, 14వ వేతన ఒప్పందం కార్మికులకు ఆమోదయోగ్యంగా రూ.22 వేలకు తగ్గకుండా చేయాలని, కార్మికులందరికీ 100శాతం అన్లిమిటెడ్ మెడికల్ స్కీంను తీసుకు రావాలని డిమాండ్ చేశారు. అడ్మిన్ బ్లాక్‌లో కార్మికులంతా నల్లబ్యాడ్జీలు ధరించి తమ నిరసన తెలిపారు.జేఏసీ నాయకులు మాట్లాడుతూ కార్మికులకు కొత్త క్వార్టర్ల నిర్మాణం చేపట్టాలని, షటిల్ కోర్టు, జిమ్ ఏసీ, బైక్ స్టాండ్, లాంగ్ సిక్ కార్మికులకు డిపెండెంట్ ఉద్యోగాలు తదితర సమస్యలు ఐటీసీ యాజమాన్యం తక్షణమే పరిష్కరించాలని, లేనిపక్షంలో కార్మిక జేఏసీ తీసుకునే వ్యతిరేక నిర్ణయాలకు గుర్తింపు సంఘం, యాజమాన్యం పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కార్మికులు, కాంట్రాక్టు కార్మిక సంఘం నాయకులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# పుష్కరాలకు ముందే పోలవరం పూర్తి చేస్తాం

**మూడుసార్లు గోదావరి పుష్కరాలు నిర్వహించే అదృష్టం**

**రాజధాని అమరావతి రైతుల త్యాగం మరువలేనిది**

**రాష్ట్రంలో గొడ్డలి పార్టీ అభివృద్ధిని అడ్డుకుంటోంది**

**మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి**

**స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో చంద్రబాబు**



**నిడదవోలు, ఏప్రిల్18 (క్విక్ టుడే న్యూస్):**


గోదావరి పుష్కరాలను వచయ్చే యేడు బ్రహ్మాండంగా నిర్వహిస్తామని
ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారు. అప్పటిలోగా పోలవరం పూర్తి చేస్తామని అన్నారు. గోదావరి పుష్కరాలను మూడోసారి నిర్వహించే అదృష్టం తనకే దక్కిందని అన్నారు. పుష్కరాల కంటే ముందుగానే పోలవరం ప్రాజెక్టు పూర్తి చేస్తామని అన్నారు. తూర్పుగోదావరి జిల్లా నిడదవోలులో నిర్వహించిన స్వచ్ఛాంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో చంద్రబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తన 50 ఏళ్ల రాజకీయ జీవితంలో, 2024లో వచ్చిన మెజార్టీ ఎప్పుడూ చూడలేదని ప్రస్తావించారు. తెలిపారు. అమరావతి రాజధానిగా కేంద్రం ఓ బిల్లు తెచ్చిందని పేర్కొన్నారు. అమరావతి రైతుల త్యాగం మరువలేనిదన్నారు. వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి హయాంలో అన్న క్యాంటీన్లు మూసేసి, పేదలకు అన్నం లేకుండా చేశారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏపీలో గొడ్డలి పార్టీ ఉందని.. పేదల సమస్యలు పట్టవని ధ్వజమెత్తారు. పేదలకు కడుపునిండా అన్నం పెట్టడానికి జగన్ అండ్ కోకు మనసొప్పదని విమర్శించారు. పేదలకు అన్నం పెట్టలేని పార్టీలు ఉన్నా ఒక్కటే.. లేకున్నా ఒక్కటేనని ఆగ్రహించారు. అందరినీ నరుకుతామని చెప్పి, నరబలి ఇస్తామని ఆ పార్టీ శ్రేణులు అంటున్నాయని దుయ్యబట్టారు. ఇక్కడ ఉన్నది 1995 సీబీఎన్.. ఆ గొడ్డలి పార్టీ ఆగడాలను సాగనివ్వనని సీఎం హెచ్చరించారు. ఆడబిడ్డలను చట్టసభల్లో చూడాలనేదే తన ఆకాంక్ష అని చెప్పుకొచ్చారు. మహిళలకు వ్యతిరేకంగా పనిచేసే పార్టీలు మనుగడ సాగించలేకుండా చేయాలని అన్నారు. విధ్వంసమైన రాష్ట్రాన్ని బాగు చేసే బాధ్యత తాను తీసుకుంటానని ఎన్నికల ముందు చెప్పానని తెలిపారు. 'మన ఇల్లు ` మన వీధి ` మన ఊరు' అనే ఆలోచన ప్రజలకు రావాలని సూచించారు. స్వచ్ఛాంధ్ర కోసం 15 నెలలుగా కష్టపడుతున్నానని పేర్కొన్నారు. ఈ శనివారం 'జలధార జలహారతి' అనే థీమ్‌తో ముందుకు వచ్చానని.. వంద రోజులు కార్యాచరణతో పనిచేస్తానని స్పష్టం చేశారు. త్వరలోనే రాష్ట్రంలో నూటికి నూరు శాతం చెత్తను సేకరించే బాధ్యతను తీసుకుంటామని తెలిపారు. చెత్తే మన సమస్య.. మన ఆరోగ్యానికి సమస్య అని చెప్పారు. 13 నగరాల్లో స్వీపింగ్ యంత్రాలు తెస్తున్నామని.. టెండర్లు పిలిచామన్నారు. సంక్షేమ కార్యక్రమాలకు పెద్దపీట వేస్తున్నామని వెల్లడించారు. సూపర్ సిక్స్ ను సూపర్ హిట్ చేశామని ఉద్ఘాటించారు. ప్రతీనెల పేదల సేవలో 60 లక్షల మందికి, ఏడాదికి రూ.33వేల కోట్లతో పెన్షన్లు ఇస్తున్నామని వివరించారు. అక్వాకల్చర్‌ను పరిశ్రమగా తీసుకెళ్లాలని సూచించారు. అక్వా కల్చర్‌తో కొంత కాలుష్య సమస్యలు వస్తున్నాయని ప్రస్తావించారు. ఆ కాలుష్యం లేకుండా చర్యలు తీసుకుని, అక్వాను అభివృద్ధి చేస్తామని చెప్పుకొచ్చారు. సీఎం చంద్రబాబు నిడదవోలు పర్యటనలో తక్కువ అభివృద్ధి చూపించిన శాఖల పనితీరును సమీక్షించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. త్వరలోనే ఆకస్మిక తనిఖీలకు వస్తానని తెలిపారు. బాగా పనిచేస్తే అభినందిస్తానని.. లేకపోతే పని నేర్పిస్తానని.. అప్పటికీ బాగాలేకపోతే.. ఇక బాగుండదని హెచ్చరించారు. అధికారులు, తాను ప్రజలకు సేవకులం మాత్రమేనని.. పెత్తందార్లం కామని స్పష్టం చేశారు. కొన్ని శాఖలకు వ్యసనాలు ఉన్నాయని.. ఆ వ్యసనాలు పోవాలని సీఎం చంద్రబాబు మందలించారు. కార్యక్రమంలో మంత్రులు నిమ్మల రామానాయుడు, కందుల దుర్గేశ్‌లు పాల్గొన్నారు.

# పులి బయటకు వస్తే సంగతి చెబుతాం

**ఎన్ని మేకలను మింగిందో బయపెడుతాం**

**ఎన్ని ఆవులను తిన్నదో చెబుతాం**

**కేసీఆర్ జగిత్యాల సభపై పీసీసీ చీఫ్ సెటైర్లు**



**హైదరాబాద్, ఏప్రిల్18 (క్విక్ టుడే న్యూస్):**

పులి బయటకు వస్తే సంగతి చెబుతామని పరోక్షంగా కెసిఆర్ ను ఉద్దేశించి టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ హెచ్చరించారు. పులి ఎన్ని మేకలు తిన్నదో చెబుతామని.. పులి ఎన్ని ఆవులను మింగిందో చెబుతామని పేర్కొన్నారు. పులి ఆసరా తీసుకొని ఎన్ని పిల్లులు లాభపడ్డాయో బయటపెడుతామని వార్నింగ్ ఇచ్చారు. బీఆరఎస్ అధినేత కేసీఆర్ జగిత్యాలలో పాల్గొననున్న మీటింగ్‌పై మహేశ్ కుమార్ గౌడ్ విమర్శలు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టులో పులి ఏం చేసిందో ప్రజలకు వివరిస్తామని పేర్కొన్నారు. ఈ నెల 20వ తేదీన అన్ని విషయాలు బయటపెడతామని హెచ్చరించారు. శనివారం గాంధీభవన్‌లో మహేశ్ గౌడ్ మీడియాతో మాట్లాడారు. స్వాతంత్ర్య పోరాటంలో బీజేపీ పాత్రనే లేదని మహేశ్ గౌడ్ విమర్శలు చేశారు. బీజేపీ ఎంపీలు యాక్సిడెంటల్ లీడర్స్ అని ఆక్షేపించారు. మతాల మధ్య చిచ్చు, కులాల మధ్య చిచ్చు పెట్టడం తప్ప బీజేపీ ఎంపీలకు ఏం తెలియదని సెటైర్లు గుప్పించారు. కర్ణాటక ఎంపీ తెలంగాణను కించపరిస్తే రాష్ట్ర బీజేపీ ఎంపీలు నిద్రపోయారా..? అని ధ్వజమెత్తారు. నలభై ఏళ్లలో కిషన్‌రెడ్డి ఒక్క బీసీ నాయకుడినైనా తయారు చేశారా..? అని ప్రశ్నించారు.మహిళా సాధికారతపై కాంగ్రెస్, బీజేపీకి చాలా తేడా ఉందని మహేశ్ కుమార్ గౌడ్ ప్రస్తావించారు. తొలి మహిళా ప్రధాని, రాష్ట్రపతిని చేసింది కాంగ్రెస్ అని చెప్పుకొచ్చారు. సోమవారం మహిళా బిల్లును పార్లమెంట్‌లో పెట్టాలని.. కానీ ఈ బిల్లు ముసుగులో మోదీ ప్రభుత్వం డీ లిమిటేషన్ చేయాలనే ప్రయత్నం చేసిందని ఆగ్రహించారు. అక్రమంగా బిల్లును పాస్ చేయాలని కుట్ర చేశారని ఆరోపించారు. ఈ బిల్లు వీగిపోవడం ప్రధానమంత్రి నరేంద్రమోదీకి చెంపపెట్టు లాంటిదని విమర్శించారు. అహంకారంతో ఉంటామంటే నిన్నటిలా జరుగుతుందని అన్నారు. ఉత్తర భారతదేశానికి ఎక్కువ సీట్లు ఇచ్చే ప్రయత్నాన్ని ప్రతిపక్షాలు అడ్డుకున్నాయని చెప్పుకొచ్చారు. బీజేపీ నియంతృత్వ పోకడకు చెక్ పడిందన్నారు. ఈ బిల్లు వీగిపోవాలనే డీ లిమిటేషన్‌తో ముడిపెట్టారని తెలిపారు. తెలంగాణలో రెడ్డి ముఖ్యమంత్రి బీసీ కుల గణన చేశారని పేర్కొన్నారు. కిషన్‌రెడ్డికి మహేశ్ కుమార్ గౌడ్ సవాలు విసిరారు. జై శ్రీరామ్ అనకుండా కిషన్‌రెడ్డి గెలవగలరా..? అని ప్రశ్నించారు. ఎన్నికలు వస్తే మిషన్ రెడ్డికి శ్రీరాముడు కావాలని విమర్శించారు. జై శ్రీరామ్ అనకుండా తాను చేసిన అభివృద్ధిపై ప్రచారం చేసి కిషన్‌రెడ్డి గెలవగలరా..? అని నిలదీశారు. జై శ్రీరామ్ అనకుంటే బీజేపీకి మనుగడ లేదని అన్నారు. దేవుడి పేరు చెబితే ఓట్లు రాలే పరిస్థితి లేదని పేర్కొన్నారు. తేజస్వీ చిన్న పిల్లోడని మహేశ్ కుమార్ గౌడ్ ఎద్దేవా చేశారు. తేజస్వీ దేవుడి పేరు చెప్పుకొని గెలిచిన వారని విమర్శించారు. ఆయన యాక్సిడెంటల్‌గా ఎంపీ అయ్యారని ఎద్దేవా చేశారు. కర్ణాటక గురించే తేజస్వికి ఏమాత్రం తెలియదని అన్నారు. తెలంగాణ గురించి తేజస్వికి ఏం తెలుసని ప్రశ్నించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 50 శాతం సీట్లను బీసీలకు ఇచ్చామని స్పష్టం చేశారు. మనువాద బీజేపీకి మహిళలకు గౌరవం ఇవ్వాల్సిన అవసరం లేదన్నారు. అత్యధికంగా మహిళా నాయకులను తయారు చేసింది కాంగ్రెస్ అని మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

# మహిళా బిల్లును అడ్డుకోవడం చరిత్రాత్మక తప్పిదం

**సమాధానం చెప్పకోలేని స్థితిలో విపక్షాలు**

**కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి విమర్శలు**



**న్యూఢిల్లీ, ఏప్రిల్18:**

నియోజకవర్గాల పునర్విభన బిల్లు, మహిళా రిజర్వేషన్ సవరణ బిల్లు పార్లమెంట్‌లో వీగిపోవడం దురదృష్టకరమని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఈ బిల్లులను అడ్డుకోవడం చారిత్రాత్మక తప్పిదమని పేర్కొన్నారు. ప్రతిపక్షాలు చరిత్రలో మహిళా ద్రోహులుగా మిగిలిపోతాయని విమర్శించారు. శనివారం ఢిల్లీలో మీడియాతో కిషన్‌రెడ్డి మాట్లాడారు. ఈ బిల్లులను ఎందుకు వ్యతిరేకిస్తున్నారో ప్రజలకు ఇండియా కూటమి నేతలు చెప్పలేకపోయారని పేర్కొన్నారు. మహిళలకు కాంగ్రెస్ పార్టీ మరోసారి అన్యాయం చేసిందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి విమర్శించారు. 50 శాతం సీట్లు పెంచాల్సిన అవసరం ఉందని చెప్పామని, ఈ విషయంపై అన్ని పార్టీలతో తాము మాట్లాడామని కిషన్‌రెడ్డి ప్రస్తావించారు. లోక్‌సభలో అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి వాళ్లకు తెలియజేసే ప్రయత్నం చేశామని తెలిపారు. ఈ బిల్లులపై కేంద్ర ప్రభుత్వం స్పష్టంగా ఒక పార్టీకి సంబంధించిన అంశం కాదని చెప్పిందని అన్నారు. ఇండియా కూటమి నేతలు కుట్ర చేసి మహిళా రిజర్వేషన్ బిల్లు, నియోజకవర్గాల బిల్లును అడ్డుకున్నారని ఆగ్రహించారు. కాంగ్రెస్ అనేకసార్లు మహిళా రిజర్వేషన్ బిల్లులో ద్వంద్వ వైఖరి అవలంబించిందని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ఇప్పటి వరకు 7 సార్లు బిల్లు పాస్ కాకుండా అడ్డుకుందని కిషన్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నియోజకవర్గాల పునర్విభజన జరగాలని గతంలో చేసిన చట్టంలోనే ఉందని, దక్షిణాది రాష్ట్రాలకు న్యాయం జరిగేలా మంచి ఫార్ములాను మోదీ తీసుకొచ్చారని అన్నారు. కానీ, 131వ రాజ్యాంగ సవరణ బిల్లును అడ్డుకొని కాంగ్రెస్ పార్టీ చారిత్రక తప్పిదం చేసిందన్నారు. వరుసగా ఎన్నికల్లో ఓడిపోతున్నామనే నిరాశ, నిస్పృహ కాంగ్రెస్‌లో కనిపిస్తోందని వ్యాఖ్యానించారు. మహిళలు, దక్షిణాది రాష్ట్రాలకు మేలు జరిగే బిల్లును అడ్డుకొని విపక్షాలు తప్పు చేశాయన్నారు. రాజకీయాల్లోకి రావాలనుకునే మహిళల ఉత్సాహంపై నీళ్లు చల్లారు. సర్జికల్ స్ట్రైక్స్, ఆపరేషన్ సిందూర్‌ను కూడా అవమానించేలా రాహుల్ గాంధీ మాట్లాడారు. ప్రధాని మోదీని జాదుగర్ అంటూ అవ

# దక్షిణాదిని దెబ్బతీసే కుట్ర విఫలం

**డీలిమిటేషన్‌కు మహిళా బిల్లు ముసుగు**

**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్**

**హైదరాబాద్, ఏప్రిల్18 (క్విక్ టుడే న్యూస్):**



నియోజకవర్గాల పునర్విభజన కోసం కేంద్రం ప్రభుత్వం అనుసరిస్తున్న తీరు పార్లమెంట్‌లో దక్షిణ భారతదేశ ప్రాధాన్యాన్ని తగ్గిస్తుందని బీఆరఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లును పార్లమెంటు ఇప్పటికే 2023లో ఆమోదించిందని, ఆ బిల్లుకు నియోజకవర్గాల పునర్విభజన పక్రియతో ముడిపెట్టాల్సిన అవసరమే లేదని వ్యాఖ్యానించారు. నియోజక వర్గాల పునర్విభజనకు 2011 జనాభా లెక్కలను పరిగణలోకి తీసుకున్నా, తాజా జనాభా గణనను ప్రాతిపదికగా తీసుకున్నా దక్షిణ భారతదేశం తీవ్రంగా నష్టపోతుందని కేటీఆర్ అన్నారు. ఈ విషయం కేంద్రంలోని పాలకులకు కూడా బాగా తెలుసని చెప్పారు. రాజ్యాంగ సవరణకు అవసరమైన మూడింట రెండు వంతుల మెజారిటీని తాజా బిల్లు పొందలేదని స్పష్టంగా తెలిసినప్పటికీ, మోదీ ప్రభుత్వం బిల్లును ప్రవేశపెట్టిందని విమర్శించారు. పార్లమెంటులో దక్షిణ భారతదేశ గళాన్ని అణచివేస్తున్న తీరుపై బిఆరఎస్ తరపున తాము తీవ్ర ఆందోళనను, నిరసనను వ్యక్తంచేస్తున్నామని కేటీఆర్ చెప్పారు. మహిళా రిజర్వేషన్లకు సంబంధించిన బిల్లు ఇప్పటికే ఆమోదం పొందింది కాబట్టి, ఈ దేశ మహిళలకు ఇచ్చిన వాగ్దానాన్ని నెరవేర్చాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు. మహిళా రిజర్వేషన్‌ను అమలు చేయాలనుకుంటే ప్రస్తుతం ఉన్న 543 స్థానాలతోనే అమలు చేయవచ్చని చెప్పారు. పార్లమెంటులో దక్షిణ భారతదేశానికి ప్రస్తుతం 24? స్థానాలు ఉన్నాయని, ఆ 24 శాతం స్థానాలు యథాతథంగా కొనసాగేలా చూడాలని అన్నారు. ఒకవేళ దక్షిణ భారత ప్రాధాన్యాన్ని 24 శాతం కంటే తగ్గిస్తే ఈ దేశ నిర్మాణంలో విశేష కృషిచేసిన దక్షిణ భారత ప్రజల నుంచి తీవ్రమైన నిరసనలు, ఆగ్రహం వ్యక్తమవుతాయని కేటీఆర్ హెచ్చరించారు.

RNI NO : TELTEL/2023/86487
క్విక్ టుడే
EDITORIAL
ఎడిటోరియల్
QUICK TODAY
quicktodaynews.com
ఆదివారం 19 ఏప్రిల్ 2026


## సంపాదకీయం

# విపక్షాల ఐక్యతను బలోపేతం చేసిన మోదీ!

ప్రజాస్వామ్యంలో నిరంకుశం చేస్తామంటే కుదరదు. ప్రతి విషయంలోనూ అలాగే వ్యవహరిస్తున్న మోడీ, ఇప్పుడు 131వ రాజ్యాంగ సవరణ విషయంలోనూ అలాగే చేసారు. మహిళా బిల్లు సందర్భంగా సరిగ్గా అదే జరిగింది. బిజెపి నిరంకుశ విధానంపై ఓ రకంగా తిరుగుబాటుగానే భావించాలి. అలాగే విపక్షాలను ఐక్యం చేసిన ఘనత కూడా మోడీదనే చెప్పాలి. వారి ఓటు చెక్కుచెదరకుండా వేయగలిగారు. అలాగే వారంతా ఒక్కటిగా నిలబడేలా చేశారు. ఇది భవిష్యత్ రాజకీయాలకు కీలక మలుపుగా భావించాలి. అందుకే 131వ రాజ్యాంగ సవరణ వీగిపోయింది. ఇకపోతే మహిళా బిల్లు వేరు..డీ లిమిటేషన్ వేరు. 2023లోనే దీనిని ఆమోదించి, 2029 నుంచి అమల్లోకి తీసుకుని వస్తామని గతంలోనే చెప్పారు. అనూహ్యంగా ఇప్పుడు రెండూ కలగలిపి తీసుకుని రావడం ద్వారా బిజెపికి శృంగభంగం తప్పలేదు. నిజానికి ఈ బిల్లులను తీసుకుని వచ్చే ముందు అఖిలపక్షంలో చర్చించలేదు. విపక్షాలను విశ్వాసంలోకి తీసుకోలేదు. సొంతపార్టీలో చర్చించలేదు. ఎన్‌డిఎ పక్షాలతోనూ చర్చించలేదు. బహుశా మోడీ, అమిత్ షాలు మాత్రమే చర్చించుకుని ఈ సవరణ బిల్లుకు యత్నించి ఉంటారు. బహుశా వారు ఇలాంటి పరిణామం ఎదురవుతుందని కూడా ఊహించ ఉంటారు. దీనిని ఆసరాగా చేసుకుని విపక్షాలను ఎండగట్టాలన్న ఉద్దేశం కూడా ఇందులో దాగి ఉంటుంది. అయితే విపక్షాల ఐక్యత ఇప్పుడు మోడీకి సవాల్ కానుంది. మొన్న సార్వత్రిక ఎన్నికల్లో బిజెపి సంపూర్ణ మెజార్టీ కోల్పోయింది. కేవలం ఎన్‌డిఎ పక్షాల మద్దతుతో ప్రభుత్వం కొన సాగుతోంది. కనీసం ఎన్‌డిఎ పక్షాలతో అయినా మోడీ సమగ్రంగా చర్చించి ఉంటారని అనుకోవడానికి లేదు. ఒకప్పుడు బిజెపిలో మేధావి వర్గం ఉండేది. ఏదైనా సమస్యను ముందు పార్టీలో మేధావి వర్గంతో చర్చించేవారు. ఎత్తులు వేసేవారు. కానీ మోడీ వచ్చాక పెద్దలను దూరం పెట్టారు. ఇప్పుడు పెద్దా, చిన్నా అంతా ఆయనే. అందుకే మహిళా బిల్లు ముసుగులో డీలిమిటేషన్ తీసుకుని రావాలన్న ఎత్తుగడలను ప్రతిపక్షాలు ఉమ్మడి గా చిత్తుచేశాయి. మహిళా బిల్లును ఉన్నపళంగా అమలు చేయడానికి విపక్షాలు సిద్దంగా ఉన్నాయి. కానీ మోడీ ఎందుకనో అలా చేయకుండా మెలికి పెట్టారు. డీలిమిటేషన్ వల్ల కూడా సభ్యుల సంఖ్య పెరిగితే కూడా నష్టమే. 542 స్థానాలు ఉన్న లోక్‌సభ 600 వరకు పెరిగితే ఫర్వాలేదు. కానీ 816 లేదా 850కి పెంచాలన్న తీరు మాత్రం ఆమోదించదగ్గది కాదు. రాజకీయంగా పదవులు పెరిగితే దేశానికి నష్టమే తప్ప లాభం లేదు. పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో బిజెపి వ్యవహరించిన తీరు, దానిని తరిస్కరించిన వైనం బిజెపికి గుణపాఠం కావాలి. ఇప్పటికైనా మేల్కొని ప్రజాస్వామ్య బద్దంగా పాలన చేయకుంటే విపక్షాలు మరింత ఐక్యం అవుతాయని నిరూపించాయి. ఇప్పటికే సర్ ప్రక్రియ సెగరేపుతోంది. ఇప్పుడు 131 సవరణ తోడయ్యింది. ప్రజలు ఎప్పుడూ బిజెపి వెంటే ఉంటారని అనుకోవడానికి లేదు. తాజా 131 సవరణ ప్రతిపాదన దక్షిణాదిలో కూడా తీవ్ర చర్చకు దారితీసింది. తమకున్న అధికారం పోతోఉందని, తమ ప్రాతినిధ్యానికి విలువ ఉండదన్న భావనలో ఇక్కడి నేతలు వచ్చారు. అందుకే దక్షిణాది నేతలు కేంద్ర ప్రభుత్వం హడావిడిగా తెచ్చిన నియోజకవర్గాల పునర్విభజన బిల్లుకు వ్యతిరేకంగా పోరాటం చేసారు. మోదీ సర్కారుకు ఓటమి రుచి చూపించారు. మహిళా రిజర్వేషన్ బిల్లును ముందుపెట్టి.. డీలిమిటేషన్ బిల్లును ఆమోదింపజేసుకోవాలన్న కేంద్ర ఎత్తుగడను లోక్‌సభలో శుక్రవారం మూకుమ్మడిగా తిప్పికొట్టడం వెనక ఈ ఐక్యత స్పష్టంగా కనిపించింది. మహిళా రిజర్వేషన్ చట్ట సవరణ బిల్లు సభలో వీగిపోయేలా చేయటంలో దక్షిణాది రాష్ట్రాల ఎంపీలు కూడా కీలకపాత్ర పోషించారు. ఆంధ్రప్రదేశ్‌లోని పార్టీలు మినహా తెలంగాణ, కేరళ, తమిళనాడు, కర్ణాటకలోని ఎన్డీయే యేతర పార్టీల ఎంపీలంతా ఈ బిల్లును మరో ఆలోచనకు తావులేకుండా తిరస్కరించారు. తమిళనాడుకు చెందిన 38మంది, కేరళలోని 20 మంది, తెలంగాణలోని 9మంది, కర్ణాటకలోని 9 మంది ఎన్డీయే యేతర ఎంపీలు డీలిమిటేషన్ బిల్లును అడ్డుకోవటంలో కీలకపాత్ర పోషించారు. డీలిమిటేషన్ బిల్లును బహిరంగా తగులబెట్టి తమ నిరసన ఏ స్థాయిలో ఉంటుందో చూడాలని కేంద్రాన్ని తమిళనాడు సిఎం స్టాలిన్ సవాల్ చేశారు. పార్లమెంటులోనూ తమిళనాడు ఎంపీలు నల్ల దుస్తులు ధరించి బిల్లుకు వ్యతిరేకంగా బలంగా పోరాటం చేశారు. కొత్తగా జనాభా లెక్కలను సేకరించకుండానే మోదీ సర్కారు ఏకపక్షంగా, హడావిడిగా డీలిమిటేషన్‌కు పూనుకోవటంపై అందరిలోనూ అనుమానాలు బలపడ్డాయి. కేంద్రం దక్షిణాదికి ద్రోహం చేస్తోందని ఎలుగెత్తారు. తమ రాష్ట్రాల ప్రాతినిధ్యం లేకుండానే భవిష్యత్తులో ఉత్తరాది బలంతో కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటు జరిగేలా దక్షిణాది ప్రాతినిధ్యంతో పనిలేకుండా చేయటమే మోదీ సర్కారు అసలు లక్ష్యమని విమర్శలు గుప్పించారు. రాజ్యాంగాన్ని బలహీనపర్చి, దేశ ఎన్నికల ముఖచిత్రాన్నే మార్చేయాలని కేంద్రం కుట్ర చేస్తోందని కమ్యూనిస్టు పార్టీలు కూడా పోరాటం చేశాయి. అందుకే కసిగా ఉన్న స్టాలిన్ 'ఢిల్లీని తమిళనాడు ఓడించింది' అని ప్రకటించారు. ఈ క్రమంలో ఇప్పుడు బిజెపి పునరాలోచన చేయాలి. పెద్దలను, మేధావులను గౌరవించడం అలవాటు చేసుకవాలి. కీలకమైన ఇలాంటి సవరణల సందర్భంలో విపక్షాలను విశ్వాసంలోకి తీసుకోవాలి. డీలిమిటేషన్ కూడా లిమిట్ దాటకుండా సీట్లను కుదించాలి. అందరి ఆమోదంతో మళ్లీ బిల్లును ప్రవేశ పెట్టడం ద్వారా ముందుగా మహిళా బిల్లుకు ఆమోదం దక్కేలా చూడాలి. అప్పుడే పోయిన పరువు కొంతయినా దక్కుతుంది. అంతే తప్ప మహిళా బిల్లును వ్యతిరేకించారన్న ప్రచారం ఫలితం ఇవ్వదని గుర్తించాలి.

# తెలంగాణ ఆత్మగౌరవం దెబ్బతీసిన తేజస్వీసూర్య

**పెదవి విప్పని తెలంగాణ బీజేపీ, కాంగ్రెస్ ఎంపీలు**
**ఈ వ్యవహారాన్ని ఇంతటితో వదిలే ప్రసక్తి లేదు**
**రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమే అన్న హరీష్ రావు**
**రాజకీయ పునరేకీకరణ ప్రారంభమయ్యిందన్న కేటీఆర్**
**జగిత్యాలలో కేసీఆర్ ఆశీర్వాద సభ ఏర్పాట్లు పరిశీలన**



జగిత్యాల, ఏప్రిల్18 (క్విక్ టుడే న్యూస్): బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య లోక్‌సభలో చేసిన వ్యాఖ్యలు తెలంగాణ ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా ఉన్నాయని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. ఈ నెల 20న జగిత్యాలలో నిర్వహించనున్న కేసీఆర' ప్రజా ఆశీర్వాద సభ' ఏర్పాట్లను బీఆరఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హరీష్‌రావు మాట్లాడారు. బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య చేసిన వ్యాఖ్యలకు తెలంగాణ ఎంపీ , కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సపోర్టుగా నిలిచారని ఆరోపించారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని కించపరిచేలా మాట్లాడితే తెలంగాణలో 8 మంది బీజేపీ, 8 మంది కాంగ్రెస్ ఎంపీలు ఉన్నా ఏం లాభమని అన్నారు. బీజేపీ ఎంపీ బేషరతుగా తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ఆత్మగౌరాన్ని దెబ్బ తీసిన ఎంపీ విషయంలో బీఆరఎస్ పార్టీ చూస్తూ ఊరుకోదని వెల్లడించారు. బడేబాయి, చోటే బాయి బంధం మరో సారి బయటపడిందని పేర్కొన్నారు. బీఆరఎస్ ఎంపీ లు పార్లమెంట్లో లేని లోటు నిన్న స్పష్టంగా కన్పించిందని హరీష్‌రావు వెల్లడించారు. తెలంగాణ ఉద్యమం, ప్రజల మీద విషం చిమ్మే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. భారత్ ` పాక్ విభజనతో తెలంగాణ ఏర్పాను పోల్చుతారా అంటూ మాజీ మంత్రి మండిపడ్డారు. ఇది తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని దెబ్బ తీసిందన్నారు. పార్లమెంట్‌లో బిల్లు పాస్ అయి.. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయ్యిందని హరీశ్ రావు తెలిపారు. ఎంపీ తప్పు మాట్లాడితే.. క్షమాపణ చెప్పాల్సింది పోయి వెనుకేసుకుని వస్తున్నారని మండిపడ్డారు. లోక్ సభలో బీఆరఎస్ ఎంపీలు లేని లోటు తెలుస్తోందన్నారు. బీజేపీ ఎంపీ వ్యాఖ్యలపై కాంగ్రెస్, బీజేపీ ఎంపీలు పెదవులు మూసుకుని కూర్చున్నారని మండిపడ్డారు. తేజస్వి సూర్య మూతి పగిలే సమాధానం చెప్పలేకపోయారని అన్నారు. తెలంగాణ ప్రజల మనోభావాలను గాయపరిచారన్నారు. మహిళా బిల్లు విషయంలో కాంగ్రెస్, బీజేపీ పార్టీలు నాటకామాడుతున్నాయని విమర్శించారు. ఎంపీ తేజస్వి యాదవ్ వ్యాఖ్యలను సీఎం రేవంత్ ఇప్పటి వరకు ఖండించలేదని,రాబోయే రోజుల్లో బీఆరఎస్ ప్రభుత్వం రాబోతుందని, దానికి నిదర్శనం బీఆరఎస్‌లో జీవన్ రెడ్డి చేరిక అని స్పష్టం చేశారు. రాజకీయల్లో విలువలతో కూడిన రాజకీయం చేసిన వ్యక్తి జీవన్ రెడ్డి అని కొనియాడారు.మహిళా బిల్లును డీలిమిటేషన్‌తో ఎందుకు ముడి పెట్టారని ప్రశ్నించారు. మెజారిటీ లేకున్నా బిల్లు పెడతారా అని నిలదీస్తూ.. రాజకీయం కోసమే బిల్లు ప్రవేశపెట్టారని మాజీ మంత్రి హరీశ్ రావు వ్యాఖ్యలు చేశారు. మాజీ మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు టి.జీవన్ రెడ్డి బీఆరఎస్‌లో చేరబోతున్న సందర్భంగా జిల్లాలో పండుగ వాతావరణం కనిపిస్తుందని బీఆరఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఈ నెల 20న జగిత్యాలలో జరగనున్న కేసీఆర్ ' ప్రజా ఆశీర్వాద సభ' ఏర్పాట్లను మాజీ మంత్రి హరీష్‌రావు, కొప్పుల ఈశ్వర్ , ఎమ్మెల్సీ రమణ, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి తదితరులతో కలిసి పరిశీలించారు. అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో రాజకీయ పునారేకీకరణ జరుగుతుందని వెల్లడించారు. జగిత్యాల నుంచి బీఆరఎస్ జైత్రయాత్ర ప్రారంభం అవుతుందని, జగిత్యాల నుంచి బీఆరఎస్ పార్టీకి పూర్వ వైభవం వస్తుందని దీమాను వ్యక్తం చేశారు.కేసీఆర్ బయటకు వస్తే గుంట నక్కలు బయపడుతున్నాయని పేర్కొన్నారు.కేసీఆర్ జగిత్యాలలో సభ ఉంటే మేడి గడ్డలో రేవంత్ సభ ఏర్పాటు చేసుకున్నాడని విమర్శించారు. రేవంత్ హైట్‌లో చిన్న అనుకున్న. కానీ రేవంత్‌ది చిన్న మెదడని, ఇక్కడ ఉన్న ఎమ్మెల్యే హై బ్రిడ్, క్రాస్ బ్రిడ్ ఎమ్మెల్యేనా అర్థం కావడం లేదని ఎద్దేవా చేశారు. ప్రభుత్వం ఎన్ని కుట్రలు చేసిన కేసీఆర్ సభ విజయవంతమవుతుందని, కేసీఆర్ సీఎం కావడం ఖాయమని అన్నారు. ఈనెల 20న కేసీఆర్ సాయంత్రం 5,30 నిముషాలకు చేరుకుంటారని వివరించారు. సుమరు గంట సేపు కేసీఆర్ సభ ఉంటుందని కేటీఆర్ వెల్లడించారు.

# రారెత్తిస్తున్న ఎండలు

**రాష్ట్రంలో పెరుగుతున్న ఉష్ణోగ్రతలు**
**కెరిమెరిలో అత్యధికంగా 44.6 డిగ్రీల ఉష్ణోగ్రత**
**నిజామాబాద్ జిల్లా మెండోరాలో 44.5 డిగ్రీలు**
**ఏప్రిల్‌లో మరింత పెరిగే అవకాశం**



హైదరాబాద్, ఏప్రిల్18 (క్విక్ టుడే న్యూస్): తెలంగాణలో రోజు రోజుకీ ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. ఏప్రిల్ చివరి నాటికి ఉష్ణోగ్రతలు మరింతగా పెరిగే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. ఎప్రిల్ తెలంగాణలో ఎండలు ఠారెత్తిస్తున్నాయి. ఉదయం నుంచే భానుడు భగభగమంటున్నాడు. వివిధ పనుల కోసం బయటకు వెళ్లిన ప్రజలు ఎండవేడిమి తట్టుకోలేక ఆపసోపాలు పడుతున్నారు. శనివారం కుమురంభీం జిల్లా కెరిమెరిలో అత్యధికంగా 44.6 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. నిజామాబాద్ జిల్లా మెండోరాలో 44.5 డిగ్రీలు, జగిత్యాల జిల్లా ఎండపల్లిలో 44.4 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదైనట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. రోజు రోజుకూ ఎండలు పెరుగుతున్న నేపథ్యంలో చిన్నారులు, వృద్ధులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, అత్యవసరమైతే తప్ప బయటకు వెళ్లొద్దని వాతావరణ శాఖ సూచించింది. ఉదయం నుంచే ఎండ తీవ్రత విపీతరంగా ఉంటోంది. ఉక్కపోత వాతావరణం పెరిగి రాత్రిపూట కూడా ఉష్ణోగ్రతలు తగ్గడం లేదు. మార్చి చివరి నుంచి సాధారణం కంటే అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఏప్రిల్ మొదటి వారంలో కొన్ని ప్రాంతాల్లో వర్షాల వల్ల కొంత ఉపశమనం లభించినప్పటికీ, ఎండలు మళ్లీ తీవ్రరూపం దాల్చాయి. ప్రస్తుతం సాధారణం కంటే 3 డిగ్రీల వరకు అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఈ పరిస్థితులకు ప్రధాన కారణంగా ఎల్ నినో ఏర్పడే సూచనలు కనిపిస్తున్నాయి. పసిఫిక్ మహాసముద్రంలో ఉష్ణోగ్రతలు 0.5 నుంచి 1 డిగ్రీ పెరగడంతో ఎల్ నినో ప్రభావం ఏర్పడి, దక్షిణ భారతదేశంపై ఎండల ప్రభావం ఎక్కువగా ఉంటుందని వాతావరణ శాఖ వెల్లడించింది. ఎల్ నినో కారణంగా నైరుతి రుతుపవనాలు బలహీనపడి, వర్షపాతం తగ్గే అవకాశం ఉంది. వేసవి కాలం మరింత తీవ్రంగా ఉండవచ్చని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. రానున్న రోజుల్లో ముఖ్యంగా మే, జూన్ నెలల్లో ఎండల తీవ్రత మరింత పెరిగే సూచనలు ఉన్నాయి. ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వాతావరణ శాఖ అధికారులు సూచించారు. చెదురుమదురు వర్షాలు కురిసే అవకాశమూ ఉందని అధికారులు చెబుతున్నారు.

## కాంగ్రెస్‌కు ఉద్యోగుల ఉసురు తప్పదు


**ఉద్యోగుల జీతభత్యాలు సకాలంలో ఇవ్వడం లేదు**
**ఉద్యోగ సంఘాల జేఏసీ మాజీ నేత జి దేవీ ప్రసాద్**




హైదరాబాద్, ఏప్రిల్18 (క్విక్ టుడే న్యూస్): తెలంగాణలో ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులను ఇబ్బందులపాలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉసురు తగులుతుందని ఉద్యోగ సంఘాల జేఏసీ మాజీ నేత , జి దేవీ ప్రసాద్ పేర్కొన్నారు. శనివారం తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉద్యోగులు,ఉపాధ్యాయుల కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక హామీలు ఇచ్చిందని, ఏ ఒక్క హామీ అమలుకు నోచుకోలేదని ఆరోపించారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఉద్యోగులకు 5 డీఎలు పెండింగ్‌లో ఉన్నాయని,సీపీఎస్ రద్దుపై ఇప్పటి వరకు కమిటీ వేయలేదని విమర్శించారు.ఉద్యోగులకు డిజిటల్ హెల్త్ కార్డులు ఏమయ్యాయని ప్రశ్నించారు. రిటైర్డ్ ఉద్యోగులు 86 మంది చనిపోయారని,రిటైర్డ్ ఉద్యోగులకు చావు పరిష్కారం అయిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటి వరకు ఉద్యోగులకు ఇవ్వాల్సిన రూ. 14 వేల కోట్లు పెండింగ్ లో ఉన్నాయని తెలిపారు. రిటైర్డ్ ఉద్యోగుకు హైకోర్టు మెట్లు ఎక్కాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల చనిపోయిన రిటైర్డ్ ఉద్యోగులకు కోటి 20 లక్షల నష్ట పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉద్యోగుల్లో ఆంధ్రా పెత్తనం నడుస్తోందని, ఎక్సైజ్ శాఖలో కమీషనర్ వేధింపులు తట్టుకోలేక తెలంగాణ ఉద్యోగి ఆత్మహత్యాయత్నం చేశారని వెల్లడించారు. చంద్రబాబు, రేవంత్ రెడ్డి మధ్య సోదర బంధం ఉందని, బీజేపీ రాజకీయంతోనే మహిళా రిజర్వేషన్ల అమలు బిల్లు ఆగిపోయింది డీలిమిటేషన్, మహిళా బిల్లును లింక్ చేశారని ఆరోపించారు.

## త్వరలో భూముల మార్కెట్ విలువ పెంపు

**రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**



హైదరాబాద్, ఏప్రిల్18 (క్విక్ టుడే న్యూస్): త్వరలోనే భూముల మార్కెట్ విలువలను పెంచేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇప్పటివరకు భూముల ధరల పెంపు జరగలేదని, త్వరలో ఈ విషయంలో నిర్ణయం తీసుకుంటామని పేర్కొన్నారు. రెవెన్యూ శాఖలో కొత్త పాలసీ తీసుకురావడానికి కసరత్తు జరుగుతోందని, త్వరలోనే దీనిపై పూర్తి వివరాలు వెల్లడిస్తామని మంత్రి చెప్పారు. అలాగే కేబినెట్ విస్తరణపై చర్చ జరుగుతోందని, అది విడతల వారీగా జరిగే అవకాశం ఉందని తెలిపారు.ధరణి పోర్టల్‌కు సంబంధించిన సమస్యలను 'భూ`భారతి' ద్వారా పరిష్కరించనున్నట్లు వెల్లడించారు. చిట్‌చాట్‌లో పలు కీలక అంశాలపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. భూముల ధరల పెంపు, రిజిస్ట్రేషన్ విధానంలో మార్పులు, రెవెన్యూ పాలసీ వంటి విషయాలపై స్పష్టత ఇచ్చారు. మంత్రి మాట్లాడుతూ, భూముల రిజిస్ట్రేషన్‌ను మ్యాప్‌తో అనుసంధానం చేస్తూ ఈ నెల 20వ తేదీ నుంచి కొత్త విధానం ప్రారంభమవుతుందని చెప్పారు. మ్యాప్‌తో కూడిన తొలి రిజిస్ట్రేషన్ పాలేరు ప్రాంతంలో ప్రారంభం కానుందని తెలిపారు. నామినేటెడ్ పోస్టుల భర్తీ కూడా త్వరలోనే చేపడతామని పేర్కొన్నారు. సమ్మర్ తర్వాత జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు జరిగే అవకాశముందని ఆయన తెలిపారు. అసైన్డ్ భూములపై వచ్చిన ఫిర్యాదులను త్వరలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.

RNI NO : TELTEL/2023/86487

క్విక్ టుడే QUICK TODAY

ఆదివారం19 ఏప్రిల్ 2026

quicktodaynews.com



## నేసనల్ రూరల్ ఎంప్లాయిమెంట్ గ్యారంటీ స్కీమ్

(ఎన్ఆర్ఈజిఎస్) ద్వారా చిల్పూర్ మండలంలో ఎంపికైన అన్ని పనులను బహిర్గతం చేయాలి

చిల్పూర్ సీపీఎం పార్టీ మండల కార్యదర్శి సాదం రమేష్ డిమాండ్



**జనగామ, ఏప్రిల్ 18(క్విక్ టుడే న్యూస్):**

చిల్పూర్ మండల కేంద్రంలోని చిల్పూర్ గుట్ట క్రింద సీపీఎం పార్టీ మండల కమీటి సమావేశం సాదం శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిందిఈ సమావేశంలో మండల కార్యదర్శి సాదం రమేష్ మాట్లాడుతూ మండలంలోని ఎన్ఆర్ఈజిఎస్. ద్వారా అన్ని గ్రామాలలోని పనులను బహిర్గతం చేయాలనీ ఏఏ గ్రామంలో సిసి రోడ్లు మరియు మహిళా సంఘాల భవనాలు, స్కూల్ ప్రహరీగోడ నిర్మాణాలు, పి హెచ్ సి హెల్త్ సెంటర్ లు. డ్రైనేజి, తదిర పనులను ఏ గ్రామానికి ఎన్ని లక్షల చొప్పున నిధులు విడుదల చేసారో స్పష్టంగా తెలియచేయాలని అన్నారు. కమీషన్ ఇచ్చే నాయకుల గ్రామాలకు ఎన్ని నిధులను మంజూరి చేసారో ప్రతిపక్షపార్టీ సర్పంచ్ లు గెలిచిన గ్రామాలకు ఎన్నినిధులు ఇచ్చారో?? తెలియచేయాలనీ ఎలాంటి పక్షపాతం లేకుండ చిల్పూర్ మండల సమాగ్రాభివృదిని చేయాల్సిశీది పోయి కొంతమంది బడా నాయకులు ఉన్న గ్రామాలకే ఎక్కువ నిధులు ఇస్తూ మీగుతా గ్రామాలను చిన్న చూపు చూడడం తగదని ఇప్పటికైన అన్ని గ్రామాలకు నిధులు ఇచ్చి అభివృద్ధి పరుచాలని సీపీఎం పార్టీ మండల కమీటి తరుపున కోరనైనది ఈ సమావేశంలో ఆవుల ప్రభాకర్,ఉరడి బుచ్చిరాజ్, సాదం రాజు, నారబోయిన బుచ్చయ్య, సాదం రామరాజు.తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రంలో పోషణ పక్వాడ్

పిల్లలకు పౌష్టికాహారం అందించడంలో ప్రభుత్వం భీష్

సిడిపిఓ సత్యవతి





**జనగామ, ఏప్రిల్ 18(క్విక్ టుడే న్యూస్):**

జనగామ మండలంలోని గానుగపహాడ్ అంగన్వాడి సెంటర్లో పోషణ పాక్వాడ్ 15 రోజుల కార్యక్రమంలో భాగంగా అంగన్వాడీ టీచర్ దడిగ పద్మ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జనగామ సిడిపిఓ సత్యవతి పాల్గొని మాట్లాడుతూ గర్భధారణ దశ నుంచే తల్లులు సరైన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు పోషన్ పక్వాడ్ లో భాగంగా పిల్లలకు బ్యాగులు పంపిణీ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పౌష్టిక ఆహారంతో పిల్లల ఆరోగ్యం క్షేమంగా ఉంటుందన్నారు కాబట్టి తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు పిల్లల ఆరోగ్య పరిస్థితులను చూడాలని గర్భిణీ స్త్రీలకు పిలుపునిచ్చారు సున్నా నుంచి మూడు సంవత్సరాల శిశువు పుట్టినప్పటి నుండి మూడేళ్ల వరకు మెదడులో నాడీ కణాల లక్షణాల సంఖ్యలో అనుసంధానం అవుతాయని అన్నారు దానికోసం పిల్లలతో మాట్లాడడం ఆటలాడించడం ఇంద్రియలను ఉత్తేజ పరచడం అవసరమన్నారు నిత్యం పిల్లలతో సంభాషించడం వారితో మాట్లాడడం కథలు చెప్పడం ద్వారా వారి మెదడు చక్కగా పనిచేస్తుందన్నారు అలాగే పిల్లలకు ఏమైనా లోపాలు ఉన్నట్లయితే తొందరగా లోపాన్ని గుర్తిస్తే మెరుగైన చికిత్సను అందించవచ్చు అని అన్నారు పౌష్టికాహారం అందించడంలో ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందని కాబట్టి గర్భిణీ స్త్రీలు అవకాశాన్ని వినియోగించుకొని పిల్లలకి పౌష్టికాహారం అందించాలని అప్పుడే సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందన్నారు అనంతరం అన్న ప్రసన్న కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ వసంత, ఏఎన్ఎం శారద, సర్పంచ్ అనూష, ఉపసర్పంచ్ శంకర్ , వార్డు సభ్యులు గంధ మల్ల సదానందం, కడకంచి కరుణాకర్, దడిగే సంధ్య, కృష్ణ, ఆశ వర్కర్ సునీత, గర్భిణీ స్త్రీ బాలింతలు లావణ్య అనూష పావని సువర్ణ షాజహాన్ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు

## అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జిల్లా ఆసుపత్రి వద్ద అన్నదాన కార్యక్రమం




**జనగామ, ఏప్రిల్ 18(క్విక్ టుడే న్యూస్):**

యాదాల షారోన్ మరియు సాషా అమెరికా వాస్తవ్యులు జనగామ జిల్లా ఆసుపత్రిలో వైద్యం కోసం వచ్చిన ప్రజలకు మహా అన్న సమర్పణ చేసి మానవత్వాన్ని చాటుకున్నారుఈ సందర్భంగా జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్ ప్రధాన కార్యదర్శి వంగ భీమ్ రాజు మాట్లాడుతూ ఈరోజు మహా అన్న సమర్పణ కార్యక్రమాన్ని నిర్వహించిన యాదల షారోన్ మరియు సాష కి ధన్యవాదాలు తెలియజేశారు అమ్మ ఫౌండేషన్ ఆలోచన ఆశయంలో భారతదేశంలో ఆకలి చావులు లేకుండా నియంత్రణే లక్ష్యంగా ప్రజలు దాతలు వారి పుట్టినరోజు వేడుకల సందర్భంగా మరియు మానవ దృక్పథంతో మహా అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తూ మానవత్వం అనే చాటుకుంటున్నారని కొనియాడారుఈ సేవా కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ ప్రతినిధులు సిద్ధిరాల చందు, బుస సంపత్, ఎండి అఫ్రోజ్, వై ప్రణీత్ గోల్కొండ మహేష్, రాకేష్, తదితరులు పాల్గొన్నారు

## అక్షరాలకు ఐక్యరాగం – జనగామ

# కవులు కళాకారుల ఐక్యవేదిక సప్తవసంతాల వైభవం

**జనగామ, ఏప్రిల్ 18(క్విక్ టుడే న్యూస్):**

జనగామ అంటేనే భూపోరాటాలను ప్రపంచానికి పరిచయం చేసిన చరిత్ర. అమరత్వానికి ప్రతీకలైన దొడ్డి కొమురయ్య, చాకలి ఐలమ్మ, షేక్ బందగీల రక్తంతో పునీతమైన అమరధామం. దొరతనాన్ని ఎదిరించి, దొరగడీలను కూల్చిన ఉద్యమాల పురిటిగడ్డ, పోరాటాల పుట్టినిల్లు, ప్రజా చైతన్యపు పలుకుబడి, సాహిత్య పరిమళాల సాగుబడి, సాంస్కృతిక వారసత్వ ఒరవడి. రాజరికానికి భిన్నంగా బహుజన సామ్రాజ్యాన్ని స్థాపించిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అవతరించిన నేల.ఈ నేలపై రైతాంగ సాయుధ పోరాటపు జ్వాలలు రగిలినట్లే, పద్యాల పల్లవులు పరిమళించాయి. ధిక్కార స్వరాలు నినదించాయి. భక్తి, భాష, భావజాలాల సమన్వయ స్వరూపులైన పోతన, సోమన, దాశరథి వంటి మహనీయుల జ్ఞాపకాలు ఈ సాహితీ క్షేత్రాన్ని నిత్యం జ్యోతిర్మయంగా నిలబెడుతున్నాయి.

అలాంటి చరిత్రకు సాక్షిభూతమైన ఈ భూమిపై కళ, సాహిత్యం, సంస్కృతి అనే మూడు ప్రవాహాలను ఏకం చేస్తూ, 2019 మార్చి 19న ప్రజా కళాకారులు జి.కృష్ణ, కవి పెట్లోజు సోమేశ్వరాచారి మస్తిష్కం నుండి "కవులు కళాకారుల ఐక్యవేదిక -- జనగామ" ఆవిర్భవించింది.ఏడు వసంతాలు పూర్తిచేసుకున్న ఈ వేదిక, ఒక సంస్థగా మాత్రమే కాకుండా, అనేక హృదయాల సంయుక్త స్వరంగా ఎదిగింది. జి.వై.గిరి ఫౌండేషన్ – జి. కృష్ణ, అభినందన కల్చరల్ సొసైటీ – అయిలా సోమనరసింహా చారి, కవి హృదయం సాహిత్య వేదిక– పెట్లోజు సోమేశ్వర చారి , శ్రీశ్రీ కళావేదిక జనగామ– లగిశెట్టి ప్రభాకర్, తెలంగాణ గౌడ రచయితల సంఘం – గడ్డం మనోజ్ కుమార్ గౌడ్, జే.ఎస్.కే మ్యూజికల్ రికార్డింగ్ స్టూడియో – చిలుమోజు సాయికిరణ్, తెలుగు సాహిత్య పీఠం – పానుగంటి రామమూర్తి, సోమనాథ కళాపీఠం – డాక్టర్ రాపోలు సత్యనారాయణ, పోతన సాహిత్య వేదిక – కల్నల్ డాక్టర్ మాచర్ల బిక్షపతి, శ్రీ పోతన సాహిత్య కళావేదిక – మాన్యపు భుజేందర్, పుల్లయ్య పుల్లయ్య – మసురం రాజేంద్రప్రసాద్, సాదిక్ ఫౌండేషన్ – సాదిక్ అలీ, కొత్తపల్లి కాకతీయ కళాభారతి – జనగామ శంకర్, బహుజన గుండె దరువు – గట్టగల్ల సంజీవ, గుగ్గిళ్ళ నర్సయ్య, రాగసుధా జానపద సాంస్కృతిక కళాసంస్థ – గజ్వెల్లి ప్రతాప్, విశ్వంభర సాహిత్య సంస్థ – రేణిగుంట్ల మురళి, పద్మ నయన కూచిపూడి కళాక్షేత్రం– కిరణ్ కుమార్, జ్యోతి జానపద కళా సంస్థ – కడకంచి పాపయ్య, నెల్లుట్ల ఫౌండేషన్ – నెల్లుట్ల రవీందర్ రావు, అంబాల మల్ల గౌడ్ సాహితీ సంస్థ – అంబాల నారాయణ గౌడ్, కల్చరల్ క్రియేటివ్ ఛానల్ జనగామ (సిసిసి జనగామ) – జి కృష్ణ, యువసేన డప్పు కళాకారుల సంఘం– రాగల నరేష్, తెలంగాణ రాష్ట్ర జానపద కళాకారుల సంఘం జనగామ – ఊర సంపత్, ఆర్.ఎస్.ఆర్ ఫౌండేషన్ జనగామ – రంగరాజు ప్రసాద్, పొట్టబత్తిని పాండురంగం శారదా ఫౌండేషన్ వెల్దండ – పొట్టబత్తిని భాస్కర్, తదితర అనేక సంస్థలు ఈ ఐక్యవేదికకు అక్షర భుజాలుగా నిలిచాయి.ఈ సప్తవసంతాల ప్రయాణం కేవలం వార్షికోత్సవాల పరిమితి కాదు. సాహితీమూర్తుల జయంతులు, ప్రజా చైతన్య దీపికలకు వర్ధంతులు, మేధావుల మృతులకు సంతాప సభలు, కళాకారుల స్మరణలు, ప్రజాస్వామ్య విలువలకు మద్దతుగా కొవ్వొత్తుల ర్యాలీలు, ఇలా కాలస్పందనకు కవిత్వరూపం ఇచ్చిన సేవాగాథ యిది. కాళోజీ జయంతి నుంచి గద్దర్ సంస్మరణ వరకు, సిరివెన్నెల సీతారామశాస్త్రి మృతికి నివాళి నుంచి కే. విశ్వనాథ్ సంతాప సభ వరకు, కాలం కోల్పోయిన మహానుభావులను స్మృతిపథంలో నిలిపిన అక్షర వేదికగా ఐక్యవేదిక నిలిచింది.సాహిత్య గోష్ఠులు, కవి సమ్మేళనాలు, పుస్తకావిష్కరణలు నిర్వహించడం, ప్రజా ఉద్యమాలకు బాసటగా నిలవడం ద్వారా ఈ వేదిక తన ప్రత్యేకతను చాటుకుంది. ముఖ్యంగా కొత్త కలాలను, వర్ధమాన కళాకారులను ప్రోత్సహిస్తూ సృజనాత్మకతకు దిక్సూచిగా నిలిచింది. జనగామ జిల్లా దివంగత కవులు, కళాకారుల జయంతి--వర్ధంతుల క్యాలెండర్ రూపొందించడం ద్వారా సాహిత్య చరిత్రను ప్రజలకు అందుబాటులోకి తెచ్చింది. ప్రభుత్వ కార్యక్రమాల్లో ప్రజాస్వామ్యానికి సాంస్కృతిక ఊపిరిగా ఈ వేదిక ప్రాతినిధ్యం వహించడం గర్వకారణం. ఈ ఏడాది 7వ వార్షికోత్సవం సందర్భంగా ఐక్యవేదికలోని వివిధ సంస్థలు తమతమ రంగాలలో విశేష సేవలందించిన కవులు, కళాకారులు, సాహితీవేత్తలకు పురస్కారాలు, సత్కారాలు అందించనున్నాయి. ఇది వ్యక్తుల గౌరవం మాత్రమే కాదు, సృజనాత్మక శ్రమకు సమాజం అర్పించే నమస్కారమే కళా సంస్థల సంస్కారం.

అంతేకాక, ఐక్యవేదిక 7వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని నివేదికలు, మినీ కవితలు, అవార్డుల ప్రదానోత్సవ విశేషాలతో కూడిన ప్రత్యేక సంచిక (సావనీరు)ను తీసుకురావడం ముదావహం. ఈ సావనీరు కేవలం జ్ఞాపిక కాదు, ఐక్యవేదిక ఏడేళ్ల సాహిత్య, సాంస్కృతిక, సామాజిక సేవా ప్రస్థానానికి అక్షర సాక్ష్యంగా నిలిచే చారిత్రక పత్రం. భావాల బాటలో నడిచిన అడుగుజాడలను భవిష్యత్తు తరాలకు అందించే అక్షరధారగా ఇది నిలవనుంది.

ఈ మహోన్నత యాత్రకు నాయకత్వం వహిస్తున్న ఐక్యవేదిక అధ్యక్షులు జి. కృష్ణ, ప్రధాన కార్యదర్శి పెట్లోజు సోమేశ్వరాచారిలకు సాహిత్యలోకం కృతజ్ఞతలు తెలియజేస్తోంది. ఏడేండ్ల అక్షరసేవలో మానవీయ స్పందనలు, పరామర్శలు, స్మరణలు, చేయూతలు, ప్రశంసలు, సన్మానాలు కలగలిసి ఈ వేదికను జీవంత చరిత్రగా తీర్చిదిద్దాయి.

జనగామ గాలి ఇంకా పద్యాలే పలుకుతోంది...

ఈ నేల ఇంకా గీతాలే పాడుతోంది...

ఐక్యవేదిక రూపంలో ఆ స్వరం ఇప్పుడు సమూహ గర్జనగా మారింది.


**ఐక్యవేదిక అక్షర కీర్తి శాశ్వతం కావాలని**

ఆశిస్తూ...ఆకాంక్షిస్తూ...సప్తవార్షికోత్సవ శుభాకాంక్షలతో...

వ్యాసకర్త: తాళ్లపల్లి లక్ష్మణ్ గౌడ్
కవి, రచయిత
9505703606

కవులు కళాకారుల ఐక్యవేదిక ఏడు సంవత్సరాల ప్రస్థానం అందరికీ గర్వకారణం జనగామ జిల్లాలోని వివిధ కళా, సాహిత్య, సాంస్కృతిక సంస్థలను ఒకే వేదికపైకి తీసుకురావడం గొప్ప విజయంగా భావిస్తున్నాం. ఈ ఐక్యత వల్ల సాహిత్య చైతన్యం, కళాకారుల గౌరవం, సామాజిక స్పందన మరింత బలపడింది. మునుముందు కూడా కొత్త తరాలకు ప్రేరణనిచ్చే కార్యక్రమాలతో ఐక్యవేదిక సేవలు కొనసాగిస్తాం. వెంట నడిచిన ప్రతి సంస్థకు, ప్రతి కవి,కళాకారునికి హృదయపూర్వక కృతజ్ఞతలు.

జి. కృష్ణ,అధ్యక్షులు,



**జి. కృష్ణ**

కళాసాహితీ కేతనంపై ఏడేళ్ల అక్షర సంతకం

కళా అక్షర సేద్యంలో ఏడేళ్లుగా అలుపెరగకుండా సాగుతున్న కవులు కళాకారుల ఐక్య వేదిక ప్రస్థానం అద్భుతం.మరుగున పడిపోతున్న కళలను మళ్ళీ వెలుగులోకి తేవడానికి కళను నమ్ముకున్న వ్యక్తులను భవిష్యత్తు తరాలకు తెలియజేసే క్యాలెండర్ రూపొందించింది ఐక్యవేదిక.కలం పట్టి అక్షరాన్ని సామాజిక ఆయుధంగా మలిచిన కవులకు ఇదొక అక్షర తోరణం గా నిలిచింది.కవి అంటే సమాజనిర్దేశకుడు,కళాకారుడు అంటే సామాజిక వైద్యుడు. కవులను,కళాకారులను,కళారూపాలను, ఆదరిస్తూనే సమాజంలోని అసమానతలను కడిగి వేసే బాధ్యతను భుజాన వేసుకొని ముందుకు వెళుతుంది ఐక్యవేదిక.ఏడేళ్లుగా సాగుతున్న ఈ ఐక్యత ప్రయాణం మున్ముందు మరెన్నో సాహితీ శిఖరాలను అధిరోహించాలని కోరుకుంటూ...



**ఎట్లోజు సోమేశ్వరాచారి**

ఐక్యవేదికకు ఏడవ వార్షికోత్సవ శుభాకాంక్షలు...

ఎట్లోజు సోమేశ్వరాచారిప్రధాన కార్యదర్శి

కళా సాహిత్య రంగాలకు పండుగ

జనగామ కవులు కళాకారుల ఐక్యవేదిక సప్తవార్షికోత్సవం కళా సాహిత్య రంగాలకు పండుగ వంటిది. విభిన్న ప్రతిభలను ఒకే వేదికపైకి తీసుకువచ్చి, అక్షరాలకు కళలకు సమాన గౌరవం ఇవ్వడం అభినందనీయం. కళాకారుని చెమట చుక్కను మాణిక్యంగా భావించే సంస్కారం ఈ వేదికలో ప్రతిఫలిస్తోంది. కవిత్వానికి కంఠం, కళాకారునికి కిరీటం, సాంస్కృతిక విలువలకు చిరునామాగా ఐక్యవేదిక ఎదిగింది. ఏడు సంవత్సరాలుగా నిరంతర సేవా ప్రస్థానం కొనసాగించడం వెనుక నిర్వాహకుల నిబద్ధత ప్రశంసనీయం. ప్రత్యేక సంచిక ద్వారా చరిత్రను అక్షరబద్ధం చేయడం గొప్ప కార్యం. ఇలాంటి వేదికలు సమాజానికి సృజనాత్మక దిశానిర్దేశం చేస్తాయి. ఐక్యవేదిక మరెన్నో వసంతాలు కళా సాహిత్యాలకు వెలుగుదీపంగా నిలవాలని హృదయపూర్వకంగా కోరుకుంటున్నాను.



**అయిలా సోమనర్సింహాచారి,**
**కోశాధికారి**

## పై అధికారుల సూచన

# మేరకే ముందుకు వెళ్తున్నాం

104 సర్వే నెంబర్ లోని భూమికి ఏ ఒక్కరికి ప్రభుత్వపరమైన పట్టా కాగితాలు లేవు

బుగ్గబాయిగూడెం నూతన ప్రభుత్వ భవనాల స్థల సేకరణ విషయంలో పంచాయతీ కార్యదర్శి సబిత వివరణ




**వేములపల్లి,ఏప్రిల్ 18 ( క్విక్ టుడే)**

వేములపల్లి మండల పరిధిలోని బుగ్గబాయిగూడెం గ్రామంలో ప్రభుత్వ భవనాల స్థల సేకరణ విషయంలో జరుగుతున్నటువంటి గొడవలకు స్థానిక పంచాయతీ కార్యదర్శి సబిత వివరణ ఇవ్వడం జరిగింది.బుగ్గబాయిగూడెం గ్రామానికి ప్రభుత్వం విడుదల చేసినటువంటి మహిళా సంఘ భవనం మరియు గ్రామపంచాయతీ భవనాలు విడుదల చేయడం జరిగిందని ఈ భవనాల నిర్మాణాల కోసం స్థల సేకరణ విషయంలో గ్రామంలోని 104 సర్వే నెంబర్లోని స్థలాన్ని అధికారులు ఎంపిక చేయడం జరిగిందన్నారు.ఈ స్థల విషయంలో గ్రామానికి చెందిన కొంతమంది ఇట్టి భూమి తమదని ప్రభుత్వం పట్టా కాగితాలు కూడా మాకు ఇచ్చారని అడ్డుపడడంతో అధికారులు స్థలసేకరణ విషయంలో పలుమార్లు వాయిద వేశామన్నారు.సమస్యను పరిష్కరించడానికి రెవిన్యూ అధికారులతో సర్వే చేయించడంతో ప్రభుత్వ పరిధిలోని భూమి అని తేల్చారని అన్నారు.రెవిన్యూ అధికారులు ప్రభుత్వ భూమి అని తేల్చడంతో శుక్రవారం స్థల సేకరణకు అధికారులు,స్థానిక సర్పంచ్ మరియు స్థానిక నాయకులు అక్కడికి చేరుకోగ అంతకుముందే అక్కడికి చేరుకున్న కొంతమంది స్థల సేకరణ చేయకుండా అడ్డుపడి గొడవ చేయగా తాము పై అధికారులకు సమాచారం ఇవ్వగ అక్కడికి స్థానిక రెవెన్యూ అధికారులు మరియు పోలీసు వారు అక్కడికి చేరుకొనిఅడ్డుపడినటువంటి వారిని నిలువరించారని అన్నారు. కొంతమంది 104 సర్వే నెంబర్ లోని ప్రభుత్వ భూమిని తమది అని తరచూ అధికారులతో గొడవకి దిగడం సబబు కాదని దీనికి రాజకీయ రంగు పులమడం కూడా సరిఅయిన పద్ధతి కాదఅన్నారు.స్థలం తమది అని వచ్చేవారిది 177 సర్వే నెంబర్ లోని భూమి అని అది వేరొక చోట ఉన్నదని అన్నారు.రెవెన్యూ అధికారులు ఇది ప్రభుత్వ భూమి అని నిర్ధారణ చేశాకే జిల్లా కలెక్టర్ దగ్గర నుండి ప్రొసీడింగ్ ఆర్డర్ వచ్చిందని దాని ఆధారంగానే స్థల సేకరణ పనులు మొదలు పెట్టామని అన్నారు.ఇట్టి స్థలం పై ఎవరికి ఎలాంటి అధికారం లేదని ఎవరైనా ఈ స్థలం వద్దకు వచ్చి గొడవలు చేస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయని అన్నారు. శుక్రవారం స్థల సేకరణ దగ్గర గొడవ చేసినటువంటి వారిపై స్థానిక పోలీస్ స్టేషన్ లో కేసు వేయడం కూడా జరిగిందని అన్నారు.



## చర్లపల్లి నుంచి ఉప్పల్‌కు షటిల్ సర్వీసులు

### ఆర్టీసీ చెంగిచర్ల డిపో మేనేజర్ కె. కవిత



**చర్లపల్లి, ఏప్రిల్18 (క్విక్ టుడే న్యూస్):**

ప్రయాణికుల సౌకర్యాన్ని దృష్టిలో పెట్టుకుని చర్లపల్లి రైల్వే స్టేషన్ నుండి ఉప్పల్ రింగ్ రోడ్డు వరకు షటిల్ బస్ సర్వీసులను ప్రారంభించినట్లు ఆర్టీసీ చెంగిచర్ల డిపో మేనేజర్ కె. కవిత తెలిపారు. ముఖ్యంగా రైల్వే స్టేషన్‌కు చేరుకునే మరియు అక్కడి నుంచి నగరంలోని ఇతర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులకు ఈ సేవలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని ఆమె పేర్కొన్నారు. చర్లపల్లి రైల్వే స్టేషన్ నుండి ఉప్పల్ మెట్రో రైల్వే స్టేషన్ వరకు సౌకర్యవంతమైన ప్రయాణం కల్పించాలనే ఉద్దేశంతో ఈ షటిల్ సర్వీసులను ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఉదయం 5 గంటల నుండి రాత్రి 12.20 గంటల వరకు నిరంతరంగా ఈ బస్సులు నడుస్తాయని తెలిపారు. ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ప్రతి 15 నిమిషాలకు ఒక బస్సు అందుబాటులో ఉండేలా షెడ్యూల్ రూపొందించినట్లు చెప్పారు. దీంతో ప్రయాణికులు ఎక్కువసేపు వేచి ఉండాల్సిన అవసరం లేకుండా సులభంగా తమ గమ్యస్థానాలకు చేరుకోవచ్చని ఆమె అభిప్రాయపడ్డారు. ప్రత్యేకంగా మెట్రో రైలు సేవలను వినియోగించే వారికి ఈ షటిల్ సర్వీసులు అనుసంధానంగా పనిచేసి ప్రయాణాన్ని మరింత సౌకర్యవంతంగా మార్చనున్నాయని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు విస్తృతంగా వినియోగించుకోవాలని కె. కవిత విజ్ఞప్తి చేశారు.

## అంజన్న సన్నిధిలో భక్తుల సందండి



**శివ్వంపేట, ఏప్రిల్ 18 (క్విక్ టు డే న్యూస్):**

మెదక్ జిల్లా శివ్వంపేట మండలంలోని చాకరిమెట్ల శ్రీ సహకార ఆంజనేయస్వామి ఆలయంలో శనివారం సందర్భంగా భక్తజన సందడి నెలకొంది. ఉదయం నుంచి వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులు స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ పూజారులు అభిషేకం, ప్రత్యేక పూజలు ప్రత్యేక హారతి నిర్వహించారు. అనంతరం పక్కనే ఉన్న రామాలయంలో సీతారాముల వారికి అభిషేకం, ప్రత్యేక పూజలు ప్రత్యేక హారతి నిర్వహించారు. సత్యనారాయణ స్వామి మండపంలో భక్తులు సామూహిక వ్రతాలు ఆచరించారు. దాతల సహకారంతో అన్నదానం చేపట్టారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూశామని ఈఓ సార శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఫౌండర్, చైర్మన్ ఆంజనేయశర్మ ప్రధాన అర్చకులు దేవదత్తశర్మ, ప్రభుశర్మ, దేవిశ్రీ, శ్రీహర్ష శ్రీ చరణ్ శ్రీ వత్సవా శర్మ సిబ్బంది రామకృష్ణ. పాల్గొన్నారు.

## దేశంలో మహిళా సాధికారతకు అండగా నిలిచింది కాంగ్రెస్ పార్టీనే

### - ఏపీసీసీ డెలిగేట్ నిసార్ అహ్మద్



**ఉమ్మడి అనంతపురం జిల్లా బ్యూరో, ఏప్రిల్ 18, (క్విక్ టుడే న్యూస్) :**

దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి మహిళా సాధికారతకు అండగా నిలిచింది కాంగ్రెస్ పార్టీనే అని ఏపీసీసీ డెలిగేట్ నిసార్ అహ్మద్ పేర్కొన్నారు. లోక్ సభలో డీలిమిటేషన్ బిల్లును ఇండియా కూటమి వ్యతిరేకించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ డీలిమిటేషన్ బిల్లుతో పాటు మహిళా సాధికారత బిల్లును పెట్టి మహిళలను మోసం చేసిందన్నారు. దేశ తొలి మహిళా ప్రధాని, తొలి మహిళా రాష్ట్రపతి, తొలి మహిళా లోక్ సభ స్పీకర్, తొలి మహిళా ముఖ్యమంత్రులు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే వచ్చారన్న సంగతి మరవకూడదన్నారు. బీజేపీ ప్రభుత్వానికి మహిళలపై నిజంగా గౌరవముంటే తిరస్కరనకు గురయ్యే డీలిమిటేషన్ బిల్లుతో పాటు మహిళా సాధికారత బిల్లును ఎందుకు ప్రవేశపెట్టారని ప్రశ్నించారు.

## రాజరాజేశ్వరి వృధా ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం

**జనగామ, ఏప్రిల్ 18(క్విక్ టుడే న్యూస్):**



గోపాసి మహాలక్ష్మి పుట్టినరోజు సందర్భంగా రాజరాజేశ్వరి వృధా ఆశ్రమంలో పవన్ కళ్యాణ్ హెల్పింగ్ పీపుల్స్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం మరియు పండ్ల పంపిణీ నిర్వహించారు. ఈ సందర్భంగా విజయ్ మాట్లాడుతూ:మా అక్క పుట్టినరోజున సందర్భంగా వృద్ధుల మధ్య జరుపుకోవడం చాలా ఆనందంగా ఉంది. వారికి అన్నదానం చేయడం మనసుకు ఎంతో తృప్తినిచ్చింది. ఆశ్రమ నిర్వాహకులు అందించిన ఆదరణకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. సేవా కార్యక్రమాలకు స్ఫూర్తిగా నిలుస్తున్న పవన్ కళ్యాణ్ హెల్పింగ్ పీపుల్స్ సభ్యులను హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో జోగు భాస్కర్, నరేంద్ర, పవన్, కర్రె రాజశేఖర్, జోగు ఉదయ్, సాయి, రావణ్ రాజ్, నామాల సిద్ధులు గౌడ్, శ్రీధర్,మను తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారతకు కాంగ్రెస్ మద్దతు

### - బీజేపీ కుట్రలతో బిల్లు ఆగిపోయింది
### - టీపీసీసీ సభ్యులు డాక్టర్ లక్ష్మీనారాయణ నాయక్

**జనగామ, ఏప్రిల్ 18(క్విక్ టుడే న్యూస్):**



జనగామ జిల్లా కేంద్రంలో డిసిసి కార్యాలయంలో శనివారం రాష్ట్ర పీసీసీ సభ్యులు డాక్టర్ లక్ష్మీనారాయణ నాయక్ ఆధ్వర్యంలో పత్రికా సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీనారాయణ నాయక్ మాట్లాడుతూ, దేశంలో ఇటీవల పార్లమెంట్‌లో చోటుచేసుకున్న పరిణామాలు అత్యంత ఆందోళనకరంగా ఉన్నాయని పేర్కొన్నారు. మహిళా సాధికారతకు సంబంధించిన చట్టాలు మరియు డీలిమిటేషన్ బిల్లు అంశాలను ఒకదానితో ఒకటి లింక్ చేయడం ద్వారా రాజ్యాంగ సవరణల విషయంలో అనవసరమైన రాజకీయ కుతంత్రాలు జరుగుతున్నాయని ఆయన విమర్శించారు. భారతదేశంలో ఉన్న సగభాగం ఉన్న మహిళలకు తీవ్ర అన్యాయం చేసింది బిజెపి పార్టీ అని అన్నారు. పార్లమెంట్ లో ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్ కాకుండా బీసీ లకు ప్రాధాన్యత కల్పించకుండా బీజేపీ ప్రభుత్వం కుట్ర పడుతుంది. మహిళల గౌరవానికి సంబంధించిన అంశాలను రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించడం తగదని, ఇది ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని ఆయన స్పష్టం చేశారు. 2023లో ఆమోదం పొందిన మహిళా బిల్లును తిరిగి వివాదాస్పదంగా ముందుకు తేవడం పట్ల కాంగ్రెస్ పార్టీ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తోందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎస్సీ, ఎస్టీ, బీసీ మరియు అన్ని వర్గాల న్యాయమైన హక్కుల కోసం ఎప్పటికీ పోరాడుతుందని, రాహుల్ గాంధీ నాయకత్వంలో సమానత్వం మరియు సమృద్ధి సాధించే లక్ష్యంతో ముందుకు సాగుతుందని ఆయన అన్నారు. డీలిమిటేషన్ ప్రక్రియలో బీసీలకు సరైన ప్రాతినిధ్యం ఇవ్వకుండా అన్యాయం జరుగుతోందని, అలాగే మహిళలలో కూడా బీసీ మహిళలకు సముచిత స్థానం కల్పించాల్సిన అవసరం ఉందని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం చేసిన బీసీ కులగణన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేశానికే రోల్ మోడల్ గా నిలిచారని డాక్టర్ లక్ష్మీనారాయణ నాయక్ అన్నారు. బీసీల సంఖ్య కొత్తగా తెలిస్తే వారికి న్యాయం జరగబోయే ఉంటుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తపన కూడా బీసీల అభివృద్ధి అని ఆయన పేర్కొన్నారు. బీజేపీ నాయకులు తెలంగాణపై విభిన్న వ్యాఖ్యలు చేస్తూ ప్రజలను గందరగోళానికి గురి చేస్తున్నారని, రాష్ట్ర అభివృద్ధి విషయంలో వారి వైఖరి స్పష్టతలేనిదిగా ఉందని ఆయన విమర్శించారు. తెలంగాణ రాష్ట్ర గౌరవాన్ని అవమానించే విధంగా ప్రవర్తిస్తున్న బీజేపీకి రాబోయే ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని, రాష్ట్ర హక్కుల పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ చైతన్యంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. నిన్న పార్లమెంట్‌లో జరిగిన పరిణామాలపై బీజేపీ ప్రభుత్వం బాధ్యత వహించాలని ఆయన డిమాండ్ చేశారు. భారత అభివృద్ధిలో బిజెపి పార్టీ పాత్ర శూన్యం అని డాక్టర్ లక్ష్మీనారాయణ అన్నారు తెలంగాణపై సుమతి ప్రేమ చూపిస్తున్నారని సోనియాగాంధీ గారు తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తే ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును పాకిస్తాన్తో పోల్చడం తెలంగాణపై బిజెపి ప్రభుత్వాలుకున్న కపట ప్రేమ తెలుస్తుందని డాక్టర్ లక్ష్మీనారాయణ అన్నారు. ఈ సందర్భంగా బిజెపిని తెలంగాణ నుండి తరిమికొట్టాలని అన్నారు. వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో బిజెపి పార్టీకి ఓటు అడిగే హక్కు లేదని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ అంశాలన్నింటినీ రాష్ట్ర ప్రజలకు, ముఖ్యంగా బీసీ, ఎస్సీ, ఎస్టీ మేధావులకు స్పష్టంగా తెలియజేయడం జరిగిందని టీపీసీసీ సభ్యులు డాక్టర్ లక్ష్మీనారాయణ నాయక్ తెలిపారు. ఈ సమావేశం లో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దూడల సిద్దయ్య గౌడ్ పాల్గొని మాట్లాడుతూమహిళా రిజర్వేషన్ బిల్లును తప్పుడు విధానంలో ముందుకు తీసుకురావడం వల్లే అసలు లక్ష్యాలు దెబ్బతిన్నాయని ఆరోపించారు. అలాగే డీలిమిటేషన్ ప్రక్రియలో బీసీలకు స్పష్టమైన రిజర్వేషన్ హామీ లేకపోవడం, వారి హక్కులను పక్కన పెట్టే ప్రయత్నం జరుగుతోందని ఆయన పేర్కొన్నారు.

రాహుల్ గాంధీ పార్లమెంటులో ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు న్యాయం జరగాలని, రాజ్యాంగ స్ఫూర్తి ప్రకారం సమాన హక్కులు కల్పించాలని నిరంతరం పోరాడుతున్నారని ఆయన తెలిపారు. అయితే బీజేపీ ప్రభుత్వం ఈ అంశాలను రాజకీయ కుతంత్రాలుగా మార్చి ప్రజల మధ్య గందరగోళం సృష్టిస్తోందని విమర్శించారు.

# నష్టపరిహారం ఇప్పించి ఆదుకోవాలి

### డిసిఐసీని ఆశ్రయించిన మక్క రైతులు

**తొర్రూరు ఏప్రిల్ 18(క్విక్ టుడే న్యూస్)**

ఆడ మగ రకం మొక్కజొన్న సాగు చేసి ఆదాయం గడిద్దామని ఆశపడ్డ రైతులు ఓ కంపెనీ విత్తనాలు వాడి నట్టేట మునిగారు.ఆశించిన దిగుబడి రాక నష్టం వాటిల్లడంతో బాధిత రైతులు వినియోగదారుల సమాచార కేంద్రాన్ని ఆశ్రయించారు. బాధిత రైతులు శనివారం డివిజన్ కేంద్రంలో జిల్లా వినియోగదారుల సమాచార కేంద్రం (డిసిఐసి) చైర్మన్ వింజమూరి సుధాకర్ ను కలిసి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. వివరాల్లోకి వెళితే...నరసింహుల పేట మండలం చెందిన లోక్యా తండా, పెద్ద నాగారం గ్రామాలకు చెందిన భూక్యా సూక్యా, చావ కిరణ్ కుమార్, గుగులోతు లచ్చు, బానోతు యాకూబు, బానోతు సోమ్లా, రేఖ ఐలయ్య, రేఖ యాకయ్య అనే రైతులు నూజివీడు సీడ్స్ కంపెనీకి చెందిన ఆడ మగ రకం మొక్కజొన్న విత్తనాలను సాగు చేశారు. 24 ఎకరాల్లో సుమారు రూ. 14.40 లక్షల పెట్టుబడితో పంట సాగు చేయగా ఆశించిన రీతిలో దిగుబడి రాలేదు. 24 ఎకరాల గాను రూ.26 లక్షల ఆదాయం రావాల్సి ఉండగా రూ.11 లక్షలు మాత్రమే వచ్చాయి. రూ.15 లక్షల నష్టం వాటిల్లింది. బాధిత రైతులు సదరు కంపెనీ ఏజెంట్ ను ప్రశ్నిస్తే తమకేమి తెలియదని, నాణ్యమైన విత్తనాలే అందించామని, మీ అలసత్వం వల్లనే పంట దిగుబడిపోయిందని, తాము ఏమి చేయలేమని తేల్చి చెప్పారు. నాసిరకం విత్తనాలు అందించిన విత్తన కంపెనీపై చర్యలు తీసుకోవాలని బాధిత రైతులు కోరారు.ఈ సందర్భంగా డిసిఐసి జిల్లా చైర్మన్ సుధాకర్ మాట్లాడుతూ....రైతులు వ్యవసాయ పరిశోధన కేంద్రాల్లో విత్తనాలు కొనుగోలు చేస్తే



మోసాలకు తావు ఉండదన్నారు. విత్తనాలు ఎరువుల దుకాణాల్లో కొనుగోలు చేస్తే తప్పకుండా రసీదులు తీసుకోవాలన్నారు.

రసీలు భద్రపరచుకుంటే మోసగించిన కంపెనీపై వినియోగదారుల సమాచార కేంద్రంలో ఫిర్యాదు చేయడానికి ఆస్కారం ఉంటుందన్నారు. కంపెనీ నుంచి బాధిత రైతులకు నష్టపరిహారం ఇప్పించే విధంగా కృషి చేస్తామన్నారు.

# ఆర్టీసీ డ్రైవర్లుకు ట్రాఫిక్ నియమాలు

**తప్పకుండా పాటిస్తూ రోడ్డు ప్రమాదాల నివారణలో తమ వంతు బాధ్యత నెరవేర్చాలి.**

**డిపోలో ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక..హుజూరాబాద్ ఏసీపీ మాధవి పిలుపు.**

**బహుమతులు అందుకున్న శ్రీ చైతన్య పాఠశాలకు చెందిన ఇప్పకాయల సింధు, ?రష్మిత, ?ప్రణతి, మనస్విని.**

**హుజురాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 18,**

ఆర్టీసీ డ్రైవర్లు ట్రాఫిక్ నియమాలను తూచా తప్పకుండా పాటిస్తూ రోడ్డు ప్రమాదాల నివారణలో తమ వంతు బాధ్యతను నెరవేర్చాలని హుజూరాబాద్ ఏసీపీ మాధవి పిలుపు నిచ్చారు. శనివారం రోజు










హుజూరాబాద్ డిపోలో ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక లో భాగంగా నిర్వహించిన ఎరైవే-ఆల్వే అవగాహన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని డ్రైవర్లకు దిశా-నిర్దేశం చేశారు. ?ఈ సందర్భంగా హుజూరాబాద్ మోటార్ వెహికల్ ఇన్స్‌పెక్టర్ కంచి వేణు మాట్లాడుతూ.. ప్రతి డ్రైవర్ రోడ్డు భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలని, అప్రమత్తతతోనే ప్రమాదాలనునివారించవచ్చని తెలిపారు. ప్రయాణికుల క్షేమమే పరమావధిగా డ్రైవర్లు పనిచేయాలని ఆయన సూచించారు. ?గత 28 ఏళ్లుగా ఎటువంటి రోడ్డు ప్రమాదాలకు తావివ్వకుండా, అత్యంత నైపుణ్యంతో విధి నిర్వహణ చేస్తున్న ముగ్గురు సీనియర్ డ్రైవర్లు అయినా కొమురయ్య, ?శ్రీ పి.ఎస్.రావు, ?పి.ఎస్.రెడ్డి లను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. వీరి సేవలను అధికారులు ప్రత్యేకంగా కొనియాడారు. రోడ్డు భద్రత - ప్రమాదాల నివారణ అనే అంశంపై విద్యార్థినులకు నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో ప్రతిభ కనబరిచిన విజేతలకు బహుమతులు అందజేశారు. బహుమతులు అందుకున్న వారిలో హుజురాబాద్ శ్రీ చైతన్య పాఠశాలకు చెందిన ఇప్పకాయల సింధు, ?రష్మిత, ?ప్రణతి, మనస్వినిలు బహుమతులు అందుకున్నారు. ?ఈ కార్యక్రమంలో హుజూరాబాద్ సర్కిల్ ఇన్స్పెక్టర్ టి. కరుణాకర్, సబ్ ఇన్స్పెక్టర్ యూనస్ ఖాన్, డిపో మేనేజర్ రవీంద్రనాథ్, ట్రాఫిక్ మేనేజర్ సారయ్య, భద్రతా సిబ్బంది ఆర్టీసీ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

RNI NO : TELTEL/2023/86487




## అన్ని షేడ్స్‌లో నటించాల్సిందే: రాశి

ఒకప్పుడు హీరోయిన్‌గా మెరిసిన రాశి ప్రస్తుతం క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా సందడి చేస్తున్నారు. ఆమె కీలక పాత్ర పోషించిన కొత్త సినిమా 'పాపం ప్రతాప' మూవీ సక్సెస్ విÖట్‌లో అడిగిన ప్రశ్నలకు రాశి సమాధానాలిచ్చారు. 'నిజం సినిమాలో విÖరు నెగెటివ్ క్యారెక్టర్‌లో నటించారు. తర్వాత హీరోయిన్‌గా అవకాశాలు రాలేదు' అని ప్రస్తావించగా.. అది నెగెటివ్ అవుతుందని అనుకోలేదన్నారు. 'ఏ సినిమాలో ఎలాంటి పాత్ర కావాలన్నది నేను నిర్ణయించను. 'మిమ్మల్ని అనుకొనే ఈ సినిమాలోని పాత్ర రాశాను' అని పాపం ప్రతాప్ దర్శకుడు చెప్పారు. ఇలా ఎవరు చెప్పినా.. ఆయా పాత్రలు నచ్చితేనే నటిస్తా. అది పాజిటివ్ క్యారెక్టరా? నెగెటివ్ రోలా? అనేది పట్టించుకోను. ఏదైనా ఒకటే. ఓ నటిగా అన్నిరకాల షేడ్స్ ఉన్న రోల్స్ ప్లే చేయాలి. ఆ ఉద్దేశంతోనే 'నిజం'లో నటించా. కానీ, ఆ పాత్ర అంతగా నెగెటివ్ అవుతుందని అనుకోలేదు. ఇకపై ఏ రోల్ అయినా ప్రేక్షకులు అంగీకరించేవిధంగా ఉంటేనే చేస్తాను అని తెలిపారు. మహేశ్‌బాబు హీరోగా దర్శకుడు తేజ తెరకెక్కించిన చిత్రం 'నిజం'. ఇందులో గోపీచంద్ విలన్‌గా నటించారు. రాశి కూడా నెగెటివ్ ఛాయలున్న పాత్రలో కనిపించి, ప్రేక్షకులను ఆశ్చర్యపరిచారు. కథానాయికగా రాణిస్తున్న సమయంలో ఇలాంటి రోల్ చేయడం ఆమె కెరీర్‌పై ప్రభావం చూపింది. 2003లో ఈ మూవీ రిలీజ్ అయింది. 'పాపం ప్రతాప' విషయానికొస్తే.. తిరువీర్ హీరోగా ఎస్పీ దుర్గా నరేశ్ రూపొందించారు. శుక్రవారం విడుదలైన ఈ సినిమా ప్రేక్షకాదరణ పొందింది.



## రాంగ్ ట్రైన్ ఎక్కితే వెంటనే దిగిపోవాలి

### విడాకుల తర్వాత హన్సిక ఎమోషనల్ కామెంట్స్..

ప్రముఖ నటి హన్సిక మోత్వానీ వ్యక్తిగత జీవితం మరోసారి చర్చనీయాంశంగా మారింది. భర్త సోహైల్ ఖతురియాతో విడాకులు తీసుకున్న తర్వాత తొలిసారిగా ఓ ఇంటర్వ్యూలో స్పందించిన ఆమె, తన వైవాహిక జీవితం, తీసుకున్న నిర్ణయం, మానసిక పరిస్థితి గురించి ఓపెన్‌గా మాట్లాడారు. తన చిన్ననాటి స్నేహితుడు సోహైల్ ఖతురియాతో వివాహం చేసుకుంది. అయితే పెళ్లి తర్వాత కొద్ది కాలానికే ఇద్దరి మధ్య మనస్పర్థలు నెలకొన్నట్లు వార్తలు వచ్చాయి. సోషల్ మీడియాలో ఫోటోలు డిలీట్ చేయడం, వేర్వేరుగా కనిపించడం వంటి అంశాలు ఈ వార్తలకు బలం చేకూర్చాయి. చివరకు పరస్పర అంగీకారంతో ఇద్దరూ విడాకులు తీసుకున్నట్లు ప్రకటించారు. తాజా ఇంటర్వ్యూలో హన్సిక మాట్లాడుతూ, "ప్రస్తుతం నేను చాలా సంతోషంగా ఉన్నాను. ఒంటరిగా ఉండటం నాకు ఇష్టం. నా వాళ్లతో సమయం గడపడం, నాకు నచ్చినట్లుగా జీవించడం చేస్తున్నాను. ఎవరికీ జవాబు దారీగా ఉండాల్సిన అవసరం లేదు. విడాకులు తీసుకున్నందుకు నాకు ఎలాంటి పశ్చాత్తాపం లేదు. రాంగ్ ట్రైన్ ఎక్కామనిపిస్తే వెంటనే దిగిపోవడం మంచిది" అని అన్నారు.




## శౌర్యువ్ దర్శకత్వంలో....
# విజయ్ కొత్త ప్రాజెక్ట్

ఇప్పటికే రెండు క్రేజీ ప్రాజెక్టులతో బిజీగా ఉన్న విజయ్ దేవరకొండ.. శౌర్యువ్ దర్శకత్వంలో నటించే అవకాశాలున్నాయంటూ ఇటీవల ప్రచారం జరిగింది. దానిపై శనివారం అధికారిక ప్రకటన వెలువడింది. శౌర్యువ్‌తో సినిమాని ప్రకటిస్తూ.. విజయ్ షేర్ చేసిన పోస్టర్ ఆసక్తి రేకెత్తించేలా ఉంది. ఈ పోస్టర్‌తో మూవీ టీమ్‌ని పరిచయం చేశారు. జంతువులు, ఆయుధాలను హైలైట్ చేయడంతో ఇది వైలెంట్ మూవీ అని అర్థమవుతోంది. 'ఈ కోపమంతా ఒకప్పుడు ప్రేమే' అనే క్యాప్షన్ బట్టి.. ప్రేమలో విఫలమైన ఓ యువకుడి కథగా ఈ చిత్రం తెరకెక్కుతున్నట్టు తెలుస్తోంది. 'హాయ్ నాన్న'తో తొలి ప్రయత్నంలోనే మెప్పించిన దర్శకుడు శౌర్యువ్. తండ్రీకూతుళ్ల అనుబంధం నేపథ్యంతో విజయం అందుకున్న ఆయన.. ఇప్పుడు యాక్షన్‌కు ప్రాధాన్యం ఇచ్చినట్లు పోస్టర్‌ని చూస్తే తెలుస్తోంది. వర్కింగ్ టైటిల్‌తో త్వరలో ప్రారంభం కానున్న ఈ సినిమాకి హేషబ్ అబ్దుల్ సంగీత దర్శకుడు. హాలీవుడ్ సినిమాటోగ్రాఫర్ అలెజండ్రో మార్టినెజ్ ఈ చిత్రానికి వర్క్ చేయనుండటం విశేషం. హీరోయిన్ వివరాలు ఇంకా ప్రకటించలేదు. రాహుల్ సాంకృత్యాన్ డైరెక్షన్‌లో 'రణబాలి'లో నటిస్తున్నారు విజయ్. ఇదొక పీరియాడికల్ యాక్షన్ మూవీ. రష్మిక హీరోయిన్. ఈ చిత్రం సెప్టెంబరు 11న విడుదల కానుంది. మరోవైపు, రవికిరణ్ కోలా దర్శకత్వంలో 'రౌడీ జనార్దన'లో విజయ్ నటిస్తున్నారు. గ్రావిÖణ నేపథ్యంలో సాగే ఈ యాక్షన్ డ్రామాలో కీర్తి సురేశ్ హీరోయిన్.



## వారణాసి కోసం పాట చిత్రీకరణ

కథానాయకుడు మహేశ్‌బాబు.. దర్శకుడు ఎసఎస్ రాజమౌళి కలయికలో రూపొందుతున్న బహుభాషా చిత్రం 'వారణాసి'. ఈ సినిమా గత కొన్నిరోజులుగా హైదరాబాద్‌లో చిత్రీకరణ చేసుకుంటున్న సంగతి తెలిసిందే. ఇప్పుడు ఇక్కడే ప్రత్యేకంగా సిద్ధం చేసిన ఓ భారీ సెట్‌లో పాట చిత్రీకరణ చేస్తున్నట్లు సమాచారం. దీనికి ప్రముఖ కొరియోగ్రాఫర్ బాస్కో మార్టిస్ నృత్య రీతులు అందిస్తున్నట్లు తెలిసింది. ఈ పాట చిత్రీకరణ పూర్తయ్యాక చిత్ర బృందం మే నెలంతా విరామం తీసుకోనుందని.. జూన్‌లో షూట్ తిరిగి ప్రారంభించనున్నారని తెలుస్తోంది. వివిధ యుగాలతో ముడిపడి సాగే ఆసక్తికర కథతో ఈ సినిమా ముస్తాబవుతుండగా.. మహేశ్ దీంట్లో శ్రీరాముడిగా, రుద్రగా రెండు పాత్రల్లో అలరించనున్నారు. ఈ చిత్రం వచ్చే ఏడాది ఏప్రిల్ 7న ప్రపంచ వ్యాప్తంగా థియేటర్లలోకి రానుంది. కేఎల్ నారాయణ, ఎసఎస్ కార్తికేయ నిర్మిస్తున్నారు. ప్రియాంక చోప్రా, పృథ్వీరాజ్ సుకుమారన్ తదితరులు ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. ఈ సినిమాకి సంగీతం: ఎంఎం కీరవాణి, కథ: కె విజయేంద్ర ప్రసాద్, ఎసఎస్ కంచి, మాటలు: దేవ కట్టా, ఛాయాగ్రహణం: పీఎస్ వినోద్.



## సల్మాన్‌తో వంశీ పైడిపల్లి మూవీ

బాలీవుడ్ సూపర్ స్టార్ సల్మాన్ ఖాన్ మరియు టాలీవుడ్ సక్సెస్‌ఫుల్ డైరెక్టర్ వంశీ పైడిపల్లి కాంబినేషన్‌లో తెరకెక్కనున్న భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్ శనివారం పట్టాలెక్కింది. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై అగ్ర నిర్మాత దిల్‌రాజు నిర్మిస్తున్న ఈ ప్రతిష్టాత్మక చిత్రం రెగ్యులర్ షూటింగ్ నేటి నుంచి ప్రారంభమైనట్లు చిత్ర యూనిట్ అధికారికంగా ప్రకటించింది. ఈ ప్రాజెక్టులో 'లేడీ సూపర్ స్టార' నయనతార కథానాయికగా నటిస్తుండటంతో అంచనాలు అప్పుడే ఆకాశాన్ని తాకాయి. బాలీవుడ్ కండల వీరుడు సల్మాన్ ఖాన్, వంశీ పైడిపల్లి డైరెక్షన్‌లో నటించడం ఇదే మొదటిసారి కావడంతో ఈ పాన్`ఇండియా చిత్రంపై దేశవ్యాప్తంగా ఆసక్తి నెలకొంది. ఈ నెలనుంచే షూటింగ్ మొదలవుతుందని గతంలోనే ప్రకటించిన చిత్ర బృందం, ఈరోజు నుంచి కెమెరా ముందుకు వెళ్తున్నట్లు వెల్లడించింది. యాక్షన్ మరియు ఎమోషన్స్ కలయికగా రానున్న ఈ చిత్రం 2027 ప్రథమార్ధంలో ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశం ఉంది.

**Owner, Editor, Printed & Published:** Gillala Buchi Reddy 12-114/1/85, Krishna Sai Nagar, Peerzadiguda, Medipally Mandal, Medchal-Malkajgiri District - 500098. Telangana. Printed at S.A Printers, D-No. 3-92 Shed No 2, Sy No 45 & 49, Sadasiv Nagar, Narapally Village, Ghatkasar Mandal, Medchal-Malkajgiri District, Telangana, -500098. **RNI NO TELTEL/2023/86487**, Cell: 8125972476. website: quicktodaynews.com, e-mail: quicktodaynews@gmail.com